నాలుగు పేజీలు అ.పి. 0-1-0

గోలకొండ పత్రిక

హైదరాబాద్ 23-6-55 గురువారం

గోలకొండ పత్రిక
సంవత్సరి చందా అ.పి. రు. 25-0-0
ఆరుమాసముల చందా „ 13-0-0
మూడు మాసముల „ 6-12-0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మేనేజరు
గోలకొండ పత్రిక

|00771| తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

స్థాపితము 1925 రిజిస్టర్డ్ H నం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 143

24.6.55

విదేశాలలో భూదాన ఉద్యమం

నాగపూర్, జూన్ 23

ఆచార్య వినోబాభావే భూదాన ఉద్యమం పట్ల విదేశీయుల ఆసక్తి హెచ్చుతున్నది. విదేశాలలో కొందరు భూదాన ఉద్యమ సమాచారం తెప్పించుకొన్నారు. ఇప్పటివరకు అందిన సమాచారాన్నిబట్టి విదేశాలలో 177 మంది సర్వోదయ కార్యకర్తలకలరు. వారిలో 55 మంది ఫ్రాన్సులోను ఇంగ్లాండులో 41 మంది అమెరికాలో 28 గలరు అన్నారు. (యు పి ఐ-)

పశుసంపద అభివృద్ధిని నిర్లక్ష్య పరచడం అవాంఛనీయం

గ్రామాలు సమచైతన్య వికసితం కాగలవు

ప్రభుత్వం కుటీర పరిశ్రమల విస్తరింప లేదని రాజేంద్రప్రసాద్ ఉద్ఘాటన

ముసీరాబాద్, జూన్ 22

కష్టించి పనిచేయనిది దేనినిసాధించలేము మీరు మీ కొరకు మాత్రమే కాక దేశంకొరకు గూడా పనిచేయాలిఅన్న అంశాన్ని గమనించాలి అని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఉద్ఘాటించారు

హోస్పేటలో ప్రసంగిస్తూ వీరు భారతదేశం ఇటీవలగా సాధించిన అభివృద్ధి ప్రపంచ చరిత్రలోనే అనుపమమైనదని అన్నారు.

గత పాయింత్రం మున్సిపల్ హైస్కూలు మైదానంలో ఏర్పాటుచేయబడిన సభయందు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రసంగించారు సమావేశ ప్రారంభంలో మైసూరుముఖ్యమంత్రి హనుమంతయ్య మైసూర్ ప్రభుత్వం తరియు ప్రజలతరఫున రాష్ట్రపతిని ఆహ్వానించారు

రాష్ట్రపతి దేశం స్వాతంత్ర్యాన్ని సాధించినతర్వాత అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నదని దేశంకొరకు ప్రతిఒక్కరూ పనిచేయడం ప్రారంభిస్తే స్వతస్సిద్ధంగా తమకొరకు గూడా తాము పనిచేసినటుల కాగలదని అన్నారు ఇంకా ఇలా తెలిపారు

"స్వాతంత్ర్యాన్ని పొందినతర్వాత మనకు కేవలం అధికారమార్పిడివల్ల ప్రయోజనం లేదని ప్రజాసంక్షేమమే ప్రధానంగాగల రాజ్యాన్ని దేశంలో స్థాపించాలని మనంగ్రహించాము సంక్షేమ రాజ్యానికిగల తొలిఆవశ్యకత అనారోగ్యపీడితమైన విద్య ప్రతిఒక్కరికి లభించవలెను వీని అన్నిటికన్నా అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగాలభించాలి వీనిఅన్నిటినిదృష్టిలో ఉంచుకొని మనం పెక్కుచర్యలు తీసుకొన్నాం చాలా స్థానాలు సిద్ధంచేసుకొన్నాం అమలుపరుస్తున్నాం ఈ పథకములలో ఒకటి రాజ్యాంగ రచన ఇది ప్రభుత్వం అనుసరించే విధానాన్ని నిర్వచించేది. దీనిలో మానవునికి అవసరమైన అన్ని ప్రాథమిక హక్కులకు గ్యారంటీ ఇవ్వబడినది"

"రాజ్యాంగ రచనతర్వాత స్వాతంత్ర్య ఫలాన్ని ప్రజానీకంఅనుభవించుటకై పథకములు వేసి విచారణలలో అభివృద్ధిని సాధించుటకు కృషిచేస్తున్నాం పెక్కు ప్రాజెక్టులు నిర్మింపబడినవి నిర్మింపబడుతున్నవి. అట్టి వాని లో ఒకటి ఈ అంగభద్రప్రాజెక్టు దీని క్రింద ఎంత అభివృద్ధిసాధింపబడినదో నేనుచూస్తున్నాను మనం తలపెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తిచేయబడిన పిదప భూములకు నీరు లభించి విద్యుచ్ఛక్తి ఉత్పాదన జరిగినైన పంటలు పండి పరిశ్రమలు అభివృద్ధిలోకి వచ్చిదేశం సౌభాగ్యంతో కళకళలాడగలదు ప్రజలు అధికంగా లాభపడగలరు ప్రభుత్వం చిన్న పరిశ్రమలకు కుటీరపరిశ్రమలకు తురచిపోలేదు ఇవి లక్షలాది గ్రామీణ ప్రజలకు ఆదాయాన్ని అధికం చేసి ఆర్థికపరిస్థితులు బాగుచేయగలవు ఇక కుటీరపరిశ్రమలకు గూడా విద్యుచ్ఛక్తి లభించగలదు"

"ప్రపంచ వ్యవహారాలలో భారతదేశం పాత్ర ప్రశంసనీయంగా ఉన్నది ప్రధానినెహ్రూ నాయకత్వం దూరదృష్టివల్ల దేశగౌరవప్రతిష్ఠలు ఇనుమడిస్తున్నవి నెహ్రూ ప్రపంచ ప్రజలకు ధైర్యంతో వారు యుద్ధాల నిర్మూలనకుఅవసరమైన విధానాల అనుసరించడంలేదని చెప్పుకున్నారు ప్రతికి ఇతరులప్రశంసకన్నా విధానాన్ని అవలంబించాలని అన్నిరాజ్యాలుగుర్తిస్తున్నవి. భారతదేశం అవలంబిస్తున్న ఈవిధానాన్ని అన్నిరాజ్యాలుప్రశంసిస్తున్నవి. నెహ్రూ ప్రస్తుతం రష్యాలోఉన్నారు ఇతర ఐరోపా రాజ్యాలకు గూడా వారు వెళ్ళగలరు నెహ్రూ భారతదేశానికి కీర్తిని తీసుకొని రాగలరు నేడు ప్రతిదేశం నిర్మిస్తున్నమహాయుధాలు ఘోరమైనవి యుద్ధాలుతలంపు గూడా అంతేను

నీటినిరఫరా రేట్లహెచ్చింపుకు నిరసన

హయిద్రాబాద్, జూన్ 22

దిక్కుడపల్లి పోలీస్‌నివాసగృహనిర్మాణ సమితి మేనేజింగ్ కమిటీ శ్రీ సుందరపు హనుమంతరావు, ఎం ఎల్ ఏ అధ్యక్షతలో సమావేశమైనదనీ నరఫరాకనీస రేట్లకు 1 పోలీ కంటే. 2 కర్మాగారాలకు హెచ్చించినఅధికారుల చర్యను ఖండించారు

హంపీ శిథిలాల సందర్శన

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌చే

ముసీరాబాద్, జూన్ 22

డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం హంపీ శిథిలాల దాదాపు కొండు ఘంటలసేపు చూచారు వీరి వెంట 815 సంవత్సరాల వీరి పోకరి భగవతీదేవి హైద్రాబాద్ మైసూర్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హయిద్రాబాద్ ఉపముఖ్యమంత్రి ఎం ఎస్ రాజలింగం తదితరులు కలరు

హంపీకి వెళ్ళుతూ రాజేంద్రప్రసాద్ మైసూర్ వైపు తుంగభద్ర హెచ్చెస్టు ప్రధాన కాల్వనుగూడా చూశారు

హంపీ శిథిలములో ప్రతి దాని ప్రాముఖ్యమును మ్యూజియం క్యూరేటర్ పురాతత్వశాఖ సూపరింటెండెంట్ శ్రీ ఆర్ శ్రీనివాసన్ రాష్ట్రపతికి వివరించారు. ఈ శిథిలములలోని ఎమునల చెక్కడములు ద్వారపాలకుల గదులు ఇద్దమండి రము రాజేంద్రప్రసాద్ దృష్టిని ఆకర్షించాయి- శ్రీ ప్రసాద్ పద్మకుండరంలో కొంతసేపు విశ్రమించి తేనీరు సేవించారు ఇది 17వ శతాబ్దములో కట్టబడిన అతిసుందర హర్మ్యము ఇందలి శిల్పనైపుణ్యము ప్రశంసనీయమైనది హయిద్రాబాద్ పురాతత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖాజాహమ్మద్ అహమద్‌గూడా ఈ బృందంలో కలరు

రాష్ట్రపతి తర్వాత నరసింహస్వామి దేవాలయానికి వెళ్ళి స్వామిదర్శనాన్ని చేసుకొన్నారు ఇంకా రాష్ట్రపతి విరూపాక్షేశ్వరస్వామి పార్వతి దేవాలయాన్ని దర్శించారు దేవాలయ ప్రాంగణంనుండి లోనికి పూజారులు రాష్ట్రపతిని ఊరేగింపుతో తీసుకొని వెళ్ళారు ప్రసాద్ వారి సోదరి పూజలనల్పారు

తిరిగివస్తూ రాష్ట్రపతి మైసూర్ ప్రభుత్వపు షుగర్స్ మాన్యుఫాక్చరింగ్ ఫ్యాక్టరీని చూచారు దీనిలో షుగర్‌కేన్లు కట్టర్లు ఉత్పత్తి అవుతవి 1952 సెప్టెంబర్‌లో దీనికి ప్రధానినెహ్రూ ప్రారంభోత్సవం చేశారు

(ఎ-ఎన్ ఎస్)

సోషలిస్టు యువక సమావేశం

లోహియావర్గ నాయకులు పాల్గొనే వైనం

కలకత్తా, జూన్ 21

నవ్వెంబరు చేయబడిన ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ మధుమేహ జూన్ 28,29,30 తేదీలలో పూరీలో జరిగే సమాజవాది యువసభకు అధ్యక్షతవహిస్తారు శ్రీ పి విజి రాజు(ఆంధ్ర) ప్రారంభోత్సవం చేస్తారు డా॥ రామమనోహర లోహియా ప్రభృతులు ప్రసంగిస్తారు

వైద్యుని మోసం

గ్రహణంలో మందుతిన్నవారికి రోగాలు

కొలంబో, జూన్ 20

గ్రహణం కాలాలు బాధలతో వందలాదిప్రజలు వివిధ ఆసుపత్రులలో చేరుకున్నారు

వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి మున్నగు చిహ్నాలు వీరిని బాధిస్తున్నవి

వీరిలో స్త్రీలు,పురుషులు,వృద్ధులు, పిల్లలుకూడ ఉన్నారు

సింహళ వార్తా పత్రికలో ఒక వైద్యుడు చేసిన ప్రకటనకు మోసపోయి అందం, ఆరోగ్యం, బలంకొరకు తీసుకొన్న మందు యింకేమని చేసిందో తెలుస్తున్నది

పశువుల రక్షణపోషణకు ఎక్కువ శ్రద్ధతీసుకోనవలెనని

లండన్ వెళ్లుటకు శ్రీ నెహ్రూ సమ్మతి

నెహ్రూ ఈడెన్ సంప్రదింపుల ఆవశ్యకత

మాస్కో, జూన్ 22

సోవియట్ రష్యా, పోలెండ్, యుగోస్లావియాలపర్యటనను పూర్తి చేసుకొన్న తర్వాత లండన్‌కు రమ్మని బ్రిటిష్ ప్రధాని ఆంథోని ఈడెన్ పంపిన ఆహ్వానాన్ని భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ అంగీకరించారు.

మాస్కోలోని బ్రిటిష్ రాయబారి ద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి నెహ్రూ అంగీకారం అందచేయబడినది నిన్న ఇక్కడి భారత రాయబార కార్యాలయంలో భారత ప్రధాని బ్రిటిష్ రాయబారి సర్ విలియంహేమర్ కలిసి మాట్లాడారు

తాజా కార్యక్రమాన్ని అనుసరించి శ్రీ నెహ్రూ లండన్‌కు 9వ జూలైవరకు చేరుకోవచ్చును కొన్నిరోజులు అక్కడ గడిపి బ్రిటిష్ ప్రధానితో సంప్రదింపుల ముగించుకొని బోంబాయి తిరిగి రాగలరు రష్యాకుండి [illegible] రోజులలో రెండురోజులు ఆగ్నేయ [illegible] లో ఎట్టిమార్పు ఉండబోదు సర్ ఆంథోని ఈడెన్ నెహ్రూకు లండన్ రమ్మని ఆహ్వానాన్ని పంపుతూ జెనీవాలో అగ్రరాజ్యాల అధిపతుల సమావేశం జరుగనున్నది కాన, నెహ్రూ క్రెమ్లిన్ నాయకులతో జరిపిన అతి ప్రధానమైన సంప్రదింపులు తమకు చాలాఉపయోగకారి కాగలవని బ్రాసిలు భావించబడుతున్నది జెనీవా సమావేశంలో నిరాయుధీకరణ ఇండోచైనా పరిస్థితి ఇతర ఐరోపా సమస్యలు చర్చకు రాగలవు నెహ్రూ సంప్రదింపులు అగ్రరాజుల అధిపతులకుప్రశాంతతను పెంపొందించుటకు ప్రపంచ ఉద్రిక్తతల తగ్గించుటకు తోడ్పడగలవని భావింపబడుచున్నది

నెహ్రూ ఈడెన్ సంప్రదింపుల ఆవశ్యకత దృష్ట్యా లండన్‌కు వెళ్ళుటకు నెహ్రూ అంగీకరించాడాని తన కార్యక్రమాన్ని మార్చుకొన్నాడని చెప్పబడుచున్నది

భారతప్రధాని నెహ్రూకు మాస్కో విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ లా గౌరవ బిరుదు ప్రదానాన్ని చేసినది

(యు పి-ఐ)

ఆంధ్రలో రాజేంద్రప్రసాద్

వచ్చే ఆగస్టు 15 న గవేడి వాంఛ

ముసీరాబాద్, జూన్ 22

ప్రసిడెంట్ రాజేంద్రప్రసాద్‌వచ్చే స్వతంత్ర ఉత్సవాన్ని ఆంధ్రలో గడుపవలెను

నిన్న ద్రోణాచలం స్టేషన్‌లో ఆంధ్ర ముఖ్యమంత్రితో మాట్లాడుతూ ప్రెసిడెంట్ ప్రసాద్ తమ విషయాన్ని తెలిపారు క్రింద జరిగే స్వాతంత్ర్యదినోత్సవాన్ని రాజేంద్రప్రసాద్ కాంగ్లుతులో గడిపారు ప్రధానినెహ్రూ కార్యక్రమాన్నిబట్టి భారతరాష్ట్రపతులు ఆంధ్రవర్యటన కార్యక్రమం నిర్ధారణ చేయబడుతుంది (యు పి ఐ)

కోసీనది వరదల ఉద్ధృతస్థితి

పాట్నా, జూన్ 22

కోసీనది ప్రవాహం ఇంకొక ఐదు అడుగుల ఎత్తు పెరగడంవల్ల తూర్పు తీర ప్రాంతాలు ప్రమాదస్థితిలో ఉన్నవని తెలుస్తున్నది

కోసీ ప్రాజెక్టు ప్రధాన కార్యస్థానమైన విరిపూర్‌ఖ ఫ్లడ్ గండ్ల రోడ్డుమార్గం తెగిపోయినది వదలు కిళితం సంవత్సరాలకన్నా అధికంగా పెరిగిపోవడంవల్ల మూడు వందల గ్రామాలకు ప్రమాదం ఎర్పడుతున్నది వీటిలో జనాభా మూడులక్షల వరకు ఉంటుంది (యు పి ఐ)

శ్రీ కె. సి. రెడ్డి

గ్రామ పరిశ్రమల అభివృద్ధికై దేశ పర్యటన

బొంబాయి, జూన్ 21

కేంద్రప్రభుత్వ ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కె సి రెడ్డిగారు గ్రామ పరిశ్రమలు, చేతివృత్తిపరిశ్రమల అభివృద్ధి సందర్భంలో దక్షిణ భారత దేశంలో పర్యటిస్తూ ఢిల్లీనుండి విమానంలో యిక్కడికి వచ్చారు

ఇక్కడాయన చేతివృత్తుల బోర్డు సమావేశంలో పాల్గొంటున్నారు ఈ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ

గ్రామపరిశ్రమల అభివృద్ధి సంబంధించిన సమస్యలపై ఆయన బొంబాయి ముఖ్యులతో చర్చిస్తారు- ఖాదీ బోర్డు విషయమై శ్రీ వి ఎస్ మెహతాతో చర్చించారు

ఆయన గురువారం బయలుదేరి హుద్రాబాదు వెళ్ళి అక్కడినుండి బెంగుళూరుకు వెడుతారు-

రఫీక్, జఫర్ షా, ఎం పి, కయాని, ఖాన్ మహ్మద్, జలాలుద్దీన్ ఖాన్.

కరాచీ నుండి ముస్లిం అభ్యర్థి యూసుఫ్ హరూన్ యెన్నికయినారు

పాక్ రాజ్యాంగ పరిషత్తు

జులై 7న సమావేశం

కరాచీ, జూన్ 11

జులై 7వ తేదీన మధ్యలో పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు సమావేశం కావాలని పాక్ గవర్నర్ జనరల్ ఆదేశించినటుల నేడు ప్రకటింపబడినది.

తూర్పు పాకిస్థానునుండి రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికయిన ఐదుగురిలో పాక్ ప్రధాని మహమ్మదలీ ఒకరు మిగతావారలుగను సుహ్రవర్దీ, ఫజలుల్ హక్ బసంతకుమార్ దాస్ (కాంగ్రెస్) అజిత కుమార్ దాస్

నేడు ఉదయం పదింబావుకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైనది

(యు పి-ఐ)

రాష్ట్రపతికి ఎంపీల తేనేటి విందు

హయిద్రాబాదు, జూన్ 22

హయిద్రాబాదు రాష్ట్రానికి చెందిన అన్ని రాజకీయ పక్షాల ఎం. పి లు భారత రిపబ్లిక్ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు తేనీటి విందును ఏర్పాటు చేస్తున్నారు స్థలం ఉస్మాన్ సాగర్ హెచ్ సి. హెడా ఈ సమాచారాన్ని తెలుపుకున్నారు.

(ఎ ఎన్-ఎస్)

పోలీసుల ఆదర్శ కృషి

హైదరాబాయిగోట గ్రామ అభివృద్ధి

హైద్రాబాద్, జూన్ 21

చారిత్రాత్మకమైన గోల్కొండ ఖిల్లాకు సమీపంలోగల హైదరాబాయిగోట (గ్రామం హైద్రాబాద్ పెషల్ రిజర్వుడు పోలీసు ఫస్టుబటాలియన్ చేతుల్లో అభివృద్ధి పొందుతున్నది ఈ పోలీసు దళం రామ్‌దేవ్‌కూడా అనే ఇంకొక గ్రామాన్ని గూడా అభివృద్ధి పరుస్తున్నారు పోలీసు గ్రామ అభివృద్ధి స్కీముక్రింద అన్నివిధాలా ఇది అభివృద్ధి పరచబడుచున్నవి ఆధునిక సౌకర్యములు సమకూర్చబడుచున్నవి

హైదరాబాయిగోటలో వీరు మూలీ బటీలు చానమిద్దిన భూమిపై పారిజాతములకూడ కొండగదుల పది ఇండ్లను నిర్మిస్తున్నారు వీల్లల పాఠశాల చేయబడుచున్నది గాక పాఠశాల భవనం పునర్ నిర్మింపబడినది.

జూలై మొదటివారంలో రాష్ట్రపతి ఈ గ్రామాన్ని దర్శిస్తారు.

(ఎ-ఎన్-ఎస్)

పాడి పశువులకు పాలపోటీ

యజమానులకు "గోపాలరత్న బిరుదు" ప్రదానం

న్యూఢిల్లీ, జూన్ 19

పంటలపోటీ గోధుమపోటీ పాడి పశువుల పాలపోటీ నిర్వహించడానికి, దీని ప్రకారం ఎక్కువ పాలు యిచ్చే పశువుల యజమానులకు గోపాలరత్న బిరుదు బహుమానంతో పాటు 25వందల రూపాయలు నగదు బహుమానంయివ్వడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది దేశవ్యాప్తంగా జరిగే ఈ పోటీ ప్రథమ దశలో హరియానా, గిర్, కంగ్రిజ్, మురాజాతి పశువులకు బట్టిలకు పరిమితం చేయబడుతుంది

వినాయకరావు వివరణ

హయిద్రాబాదు, జూన్ 22

వ్యవసాయాన్ని, రవాణాను యంత్రమయంచేస్తూ పశుసంపదను నిర్లక్ష్యపరచడం జరుగుచున్నదని మేలిరకం పశువుల అభివృద్ధికి రక్షణకు తగుచర్యలు తీసుకొనవలెనని వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ నేడు కోరారు.

కేంద్ర గోసంవర్ధన సమితి సమావేశాన్ని ప్రారంభిస్తూ వీరు దేశపు పాల అవసరాల తీర్పుటకు గోసంపదను అభివృద్ధిచేయాలని సూచించారు

'ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకై గోసంవర్ధన కేంద్ర సమితి పెక్కుస్కీములు తయారు చేసినది దేశపు వివిధ ప్రాంతములలో గోశాలలు పింజరాపోల్‌ల EOJ అభివృద్ధి పరచుటకు మిక సమగ్రమైన పథకం సిద్ధం చేయబడినది.' అని భారత ప్రభుత్వ వ్యవసాయశాఖ సహాయ కార్యదర్శి పి ఏ గోపాలకృష్ణన్ ఇక్కడ రాష్ట్రప్రభుత్వములు మరియు గోశాలలు పింజరాపోల్ ఫెడరేషన్ ప్రతినిధుల సమావేశంలో నేడు తెలిపారు ఈ సమావేశం హనుమంతిలో ప్రారంభమైనది

వీనికి ఉత్తమజాతి ఆవులు ఎద్దులు కొన్ని ఇవ్వబడగలవని ఈ సంస్థలు వీని అదే సంఖ్యలో పెంచుకూడుండవలని కాగలదని శ్రీ గోపాలకృష్ణన్ తెలిపారు వీటిని ప్రభుత్వం స్వంతంగాకాని ఇవ్వడమేకాక ఒకానొక సంస్థకు రు 5 వేల నగదు గ్రాంటు ఏడాదికి రు 2 వేల గ్రాంటు ఇవ్వగలదని ఇంకా మంచి ఎద్దుల కొరతను తీర్చుటకై ప్రభుత్వం గోశాలలలో దూడల పెంచుటకు ప్రోత్సహించగలదని నెలకు ఒకొక్కదూడకై రు 10 రెండు సంవత్సరాల కాలంవరకు ఇవ్వబడగలవని తెలిపారు వీరు

గోశాలల రాష్ట్ర ఫెడరేషన్‌లు క్రమంగా పనిచేయుటకు వాని క్రింది సంస్థలకు సాయపడుటకు వార్షిక గ్రాంటులు ద్వితీయ ప్రణాళికలోచర్చ బడగలవని గోసదన్ స్కీము సవరించబడి రెండు భిన్నమైన పద్ధతులలో రూపొందింపబడినదని శ్రీ గోపాలకృష్ణన్ సూచించారు ఇంకా ఇలా తెలిపారు, 'ఒకటి రాష్ట్ర పశుఅభివృద్ధి శాఖలు నేరుగా గోశాలల స్థాపించడం రెండవది ప్రయివేటు సంస్థలకు సహాయ పడటం. గోసదన్‌లో పోషించబడేపశువు ఒక్కంటికి వార్షికగ్రాంటు రు 18 ఇవ్వబడగలదు రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 120 గోసదనముల ప్రభుత్వం స్థాపింపబడుతున్నది వీనిలో 60 నేరుగా మిగతా 60 ప్రయివేటు సంస్థ ద్వారా స్థాపించబడగలవు'

"పాలపోటీల వీర్ధర చేయుద్దేశం గూడా ప్రభుత్వానికి గలదు ఈ పాలపోటీలవల్ల పాల ఉత్పత్తి వృద్ధి కాగలదు పశువుల పోషణకు ప్రోత్సాహం లభించగలదు ఇప్పుడు దేశంలో 3 వేల గోశాలలు పింజరాపోల్‌లుకలవు వీనిలో ఆవులకు పశువులు ఎటా రు, 7 కోట్ల వ్యయంతో పోషించబడుతున్నవి

సోవియట్ ఇండియన్ సమష్టి ప్రకటన

మాస్కో, జూన్ 22

భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సోవియట్ ప్రధాని మ్యాల్ బుల్గానిన్ నేడు క్రెమ్లిన్‌లో సోవియట్ ఇండియన్ సమష్టి ప్రకటనపై సంతకాలు చేశారు

(యు-పి-ఐ)

శ్రీ వినాయకరావు ప్రసంగం

ఈ సమావేశాన్ని హైదరాబాద్ వాణిజ్య పరిశ్రమలమంత్రి వినాయకరావు విద్యాలంకార్ ప్రారంభించారు తమ ప్రసంగంలో ఇలా తెలిపారు

"మన పాల అవసరాల 90శాతము బ్రయిలు తీరుస్తున్నవి వీనికి గోశాలలు పింజరాపోల్‌లలో స్థానం లేకపోవడం విచారకరం ప్రపంచంలో ఎక్కువ జర్రిపాలు మానవ అవసరాలకై ఉపయోగింపకు మన దేశంలోనే ఉపయోగిస్తున్నాం బ్రిటిషాల క్రాగడంవల్లనే భారతీయులలో సోమరితనం అధికమని ఒక విదేశీయుడన్నాడు. పాల ఉత్పత్తిని అధికంచేయుటకై మన సంపదను పెంచవలసి ఉన్నది

ప్రపంచపశుసంపదలో మూడవ భాగం మనదేశంలోనే ఉన్నది, కాని వీని పాల తదితర ఉత్పత్తులు యూనైటెడ్ స్టేట్సులోని ఉత్పత్తులలో 9వ భాగమే అవును సరిగా చూడక పోషించకపోవడానికిగల కారణం మన జాతి వృద్ధ్యమే అ బాగా పోషింపబడిన అది పనికాలలకపోయే అవసరముండబోదు ఎక్కువ పాల ఇవ్వగలదు ముంచిస్థితిలో ఉన్న పశువుల వధశాలలకు పోనివ్వరాదు పశుసంపద అభివృద్ధికి రక్షణకు ఇంకా రెండు బిల్లులు శాసనం కావలసి ఉన్నవి

(యు-పి-ఐ)

సవరణ.

16-6-1955 తేదినాటి గోలకొండపత్రిక నాలుగవ పేజి 7&8, కాలములలోని హైకోర్టు ఆఫ్ జూడికేచర్ బాంబె దావా నెం 802 ఆఫ్ 1952 గల ప్రకటనయందు ఆఖరున వాదులపేరు. విలాసము, పొరపాటున ప్రచురించినందున దానిని ఇప్పుడు తెలుపుచున్నాము

పై పేరుగల వాదులు (నగిందాస్ కరంచంద్ & తదితరులు) యూసఫ్ బిల్డింగ్ 3 వ అంతస్తు మహాత్మగాంధి స్ట్రీట్ బొంబాయి

1955 సం॥ ఏప్రిల్ 13 వ తేది

(సం) కె. కె. దస్తూర్

కమిషనర్ హైకోర్టు బొంబాయి.

అని దానికి ఛాయనైనది మా పాఠకులు ఈ విషయము గ్రహించగలరు

గణేష్ మెడికల్ హాల్

సుల్తాన్‌బజార్, హయిదరాబాద్-(ద)

ప్రఖ్యాతిచెందిన కెమిస్టులు

గ్రామముల అడ్డర్లకు వెంటనే సంప్రదించుడు

మీకు కావలసినవి మాకు వ్రాయండి.

మీరు డబ్బు & కాలమును కాపాడుకొనవచ్చును

రాజ్యసభకు ఉప ఎన్నిక

సుందరయ్య స్థానంలో కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయం

కర్నూలు, జూన్ 20

ఆంధ్రశాసనసభకు ఎన్నికై రాజ్యసభ సభ్యత్వానికి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య రాజీనామా యివ్వడంవలన ఖాళీగా వున్న కాళీకి మాజీ ముఖ్యమంత్రి ఎం ఎల్ ఎ విల్సన్ మరియు మాజీ కేంద్ర ఉపమంత్రి శ్రీ మొసలికంటి తిరుమల రావుగారల పేర్లను ముఖ్యమంత్రి గోపాలరెడ్డి, ఎ.పి.సి.సి అధ్యక్షులు అల్లూరి సిఫార్సు చేశారని తెలుస్తున్నది

ఈ ఇరువురిలో ఒకరిని కేంద్రపార్లమెంటరీ బోర్డు నిర్ణయిస్తుంది. ఆయన ఐక్యకాంగ్రెసు శాసనసభా పార్టీ అభ్యర్థిగా నిలుస్తారు

పి.సి.సి. సమావేశం

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సర్వ సభ్య సమావేశం జూలై 9న కోల్స్ మెమోరియల్ హైస్కూల్ హాలులో జరుగును

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు గారు తీర్మానాన్ని వెల్లడిస్తూ అనుమతించిన రాష్ట్ర శాసనసభ సమావేశం అవుతుండగా మంత్రులు, శాసనసభ్యులు సమావేశానికి హాజరవడానికి వీలుగా యిది ఎర్పాటు చేయబడుతుందన్నారు

కర్నూలులో ఎ.పి.సి.సి. ప్రాంతీ కార్యాలయాన్ని తెరవడం, యితర సంస్థా గత విషయాలు ఈ సమావేశంలో చర్చకు వస్తాయి

ఒళ్ళూరిలో తెలుగు విద్యార్థుల మీడియం

మరో సంవత్సరంవరకు తెలుగును నిలపడానికి అంగీకారం

మునిరాబాద్, జూన్ 21

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ రాక సందర్భంలో యిక్కడికి వచ్చిన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య పత్రికా విలేఖరులతో మాట్లాడుచు బళ్ళారి పాఠశాలలలో బోధనభాష యథాతథంగా మరో సంవత్సరం కొనసాగుతుందన్నారు బళ్ళారిలో కన్నడ, తెలుగు, ఇంగ్లీషు బోధన భాషలుగా వున్నవి

బళ్ళారిలోని తెలుగు విద్యార్థులు తమ మాతృభాషలో విద్యా సౌకర్యం పొందేటట్లు మైసూరు ప్రభుత్వం సౌకర్యాలను కల్గిస్తుందని హనుమంతయ్య అన్నారు

బళ్ళారిలోని తెలుగు ప్రజలుముఖ్యమంత్రి పద్దకు రాయబారంపంపి తెలుగును బోధనా భాషగా రద్దుచేయాలని ముందుగా తీసుకొన్న నిర్ణయాన్ని అమలు పరిచేందుకు కోరాలని కోరింది

ఆంధ్రలో ద్వితీయ ప్రణాళిక

ఆర్థికాది విషయాల పరిశీలన

కర్నూలు, జూన్ 21

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు జూన్ 26,27 తేదీల్లో హైదరాబాదులో ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి టి కృష్ణమాచారి గారిని కలసి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన వివిధ ఆర్థిక అంశాలను చర్చిస్తారు

ఈ సమావేశంలో రాష్ట్రప్రభుత్వం పెట్టగల ఖర్చు ఎంతవరకు ఉంటుందో చర్చించడుతుంది

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని ప్రణాళికలకు డబ్బు పెట్టుబడి పెట్టడానికిగాను అన్ని విధాల డబ్బును రాబట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు అప్పుడే మొత్తం ప్రణాళికల్ని అమలు జరపడానికి మిగిలిన సహాయాన్ని చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించగల స్థితిలో ఉంటుంది భూమి పన్ను హెచ్చింపుద్వారా కొంత అదనపు రాబడి సంకల్పించబడింది

అప్పు

పోస్టు ద్వారా ధరావతు తాకట్టు లేకుండా అప్పు ఇవ్వబడును- నెలసరి వాయిదాలపై డబ్బు చెల్లించవలెను వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి

మర్కంటైల్ కంపెనీ ఆఫ్ రాజస్థాన్
జైపూర్,

తుమ్మల సం॥ ఆషాఢ శు॥ చవితి
రా 1 47 పుష్య ఉ 9 24
రా వ 9-40 మె 11 17 వరకు
దినం 32 34
సూ ఉ 5 29 సూ అ 6 31

యుద్ధం: ప్రవాహం

విశ్వయుద్ధాశయము విజయం సాధించడం-అనిచర్చిల్ అనెను యుద్ధం యెందుకు, ఏ ఆశయ సాధనకొరకు అని అడిగిన మీదట, పైజవాబు లభ్యమైనది

దాని తాత్పర్యం? ఎడాయికి ఉద్దేశము లంయూ వుండవు విధిలేక అంతా అందులోకి దిగుతారు. యంత్రం వలె విపోయి, ప్రవాహములో పడినట్లయిపోయి, పోరాటము సాగిస్తారు.

ప్రవాహములోనుంచి బయటపడె మార్గం వారికి తెలియదు

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 జూన్ 23

గురువారము

కాంగ్రెస్ వ్యవస్థ పునర్నిర్మాణం

మన దేశానికి స్వాతంత్ర్యము సిద్ధించి కాంగ్రెస్ సంస్థ చేతుల్లోకి అధికారం రాగానే అంతవరకు కాంగ్రెస్ సంస్థనుండి, రాజకీయాలనుండి దూరముగానున్నవారి దృష్టి దానిపై పడుట జరిగింది. తత్కారణంగా అధికార కాంక్షగల కొందరు కాంగ్రెస్‌లో ప్రవేశించిరి. కొందరు మంచివారున్ను సంస్థలో ప్రవేశించిరి. ప్రభుత్వాధికార రుచి లభించగానే మొదటినుండి కాంగ్రెస్‌లో నున్న కొందరి బుద్ధులుకూడ మారుట జరిగింది క్రొత్తవారి ప్రవేశాన్ని నిరోధించే ప్రయత్నాలు జరిగినవి ఇదంతా అధికార దోషమే మో!

కాంగ్రెస్ సంస్థ బ్రహ్మాండమైన ప్రజాసంస్థ దానిద్వారా తెల్లవారు దూరా తెరచి యుండవలసిందే. కాని అసాంఘిక శక్తులు, స్వార్థపరులు అందులో ప్రవేశించకుండా చూడవలసిన బాధ్యత నాయకులపై వుంది. ఈ విషయాన్ని గుర్తించి సంస్థను నిర్మలినంచేయుటకై అవడి మహాసభలో నొక తీర్మానము ఆమోదించబడింది దానికి తప్పుడు అర్థం చెప్పి అభిప్రాయ భేదాలున్న వారిని దూరంచేసే ప్రయత్నంగావించకుండా సుహృద్భావంతో ఆ తీర్మానాన్ని అమలుపరచుట అవసరం. అధికారంలో నున్న కొందరు కాంగ్రెసు వాదులు కాంగ్రెస్ ప్రతిష్ఠకు భంగము వాటిల్లే విధంగా ప్రవర్తిస్తే మొగమోటములేకుండా తగు చర్య గైకొనవలసిందే. అప్పుడే సంస్థ నిర్మలినమయ్యే అవకాశా లేర్పడగలవు.

కాంగ్రెసు సంస్థా గత యెన్నికలు జరుగుచున్న సమయంలో కొందరు శాసనసభలోని స్వతంత్రులతో చేతులు కలిపి నిజమైన కార్యకర్తలను ఓడించుటకు ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వెలువడినవి కొందరు ప్రభుత్వ ఉద్యోగుల జీవులను, ప్రభుత్వఉద్యోగులను ఉపయోగిస్తున్నట్లు చెప్పబడుచున్నది ఇందులో నెంతమాత్రం సత్యమున్నను అవి సహించరాని విషయాలు

బొంబాయి కార్యకర్తల సమావేశములో నుపన్యసిస్తూ ప్రదేశ్, జిల్లా మరియు తాలూకా కాంగ్రెసు కమెటీలు అన్యోన్యంగా కలసి పని చేసి కాంగ్రెసు ఆశయాలను సాధించవలెనని ప్రధాన కార్యదర్శి శ్రీ మాధవ్ నాయర్ అన్నారు. హైద్రాబాద్‌లో అన్ని ప్రాంతాలలో నట్లు జరుగుట లేదు. ప్రదేశ్ కాంగ్రెసును వైరదృష్టితో చూచే జిల్లాలు కొన్ని గలవు. ప్రస్తుతం జరుగుచున్న యెన్నికలద్వారా యేర్పడే క్రింది కాంగ్రెసు కమెటీలన్నియు భేదభావంలేక ప్రదేశ్ కాంగ్రెసుతో సహకరించవలెను. అప్పుడే అందరూ కలసి జిల్లా బోర్డులు శాసనసభ మున్నగు యెన్నికలలో ప్రతిపక్షులను ధైర్యంతో యెదుర్కొని ఓడించగలరు

జిల్లా మరియు తాలూకా కమెటీలు ఏ.ఐ.సి.సి ఉత్తర్వులను సరిగా పాటించుటలేదని శ్రీ నాయర్ అభిప్రాయపడిరి ఇక ముందు హైద్రాబాద్ స్టేటునుండిమాత్రం అట్టి లోపం జరుగరాదు.

హైద్రాబాద్ ప్రదేశ్‌లో 1954 ఆఖరులో డెలిగేట్ల యెన్నికలు జరుగుతరువాత అధ్యక్షుని యెన్నిక జరిగినవి అప్పటినుండియు క్రింది కాంగ్రెసు కమెటీల యెన్నికల ప్రస్తావనయున్నది తుదకిప్పుడు యెన్నికలు జరిగే సమయమేర్పడింది. ఏ.ఐ.సి.సి సూచనల ప్రకారము తిరిగి 1956 ఆరంభంలో క్రింది కమెటీల యెన్నికలు జరుగవలసియున్నది. ఈ విధంగా కాంగ్రెసువాదుల శక్తి అంతయు అంతరంగిక యెన్నికలలోనే వ్యయమైతే ప్రతిపక్షులనెదుర్కొనుటకు యేమీ మిగులక పోవచ్చును

భిక్షుక వృత్తి నిర్మూలన

ఉత్తరప్రదేశ్‌లో బిల్లు

నైనిటాల్ జూన్ 21

భిక్షకవృత్తి నిషేధానికి యు.పి శాసనసభా స్థాయీ సంఘం ఒకబిల్లును రూపొందించింది

ఈ బిల్లు రాష్ట్రంలో భిక్షకవృత్తిని నిర్మూలించి వృత్తిగా భిక్షాటనలో ప్రవేశించే వారిని నిరోధిస్తుంది అట్టి వారికి సహాయకలిగిస్తూ పునరావాసం యేర్పాటు చేస్తుంది కూడ

తూర్పు పాకిస్తాన్‌కు ఫిల్ము స్టూడియో

కలకత్తా, జూన్ 21

తూర్పు పాకిస్తాన్ త్వరలో తన స్వంతస్టూడియోను కలిగిఉంటుందని తెలుస్తున్నది తూర్పు బెంగాల్ ప్రభుత్వ స్టూడియో జర్మనీనిపుణులచే ప్రభుత్వ సహాయముతో నెలకొల్పబడుతుంది పశ్చిమ బెంగాల్ ఫిల్ము కారిశ్మరపించిన పూజ సెలవుల అనంతరం ఫిల్ము నిర్మాణము ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

హైద్రాబాద్‌కు మైసూరు విద్యుచ్ఛక్తి

రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనకు మైసూరు ప్రభుత్వ ఆమోదం

మునిరాబాద్, జూన్ 22

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ కె హనుమంతయ్య జూన్ 25 తేదీన బొంబాయినుండి తిరిగిరాగా హయిద్రాబాద్ నగరానికి వస్తున్నారు ఆయన జూన్ 28 న తిరిగి బెంగుళూరుకువెళ్ళిపోతారు బొంబాయిలో ఆయన విదేశాలకు వెళ్ళుతున్న రాజప్రముఖులకు వీడ్కోలిస్తారు

శ్రీ హనుమంతయ్య విలేఖరులతో మాట్లాడుతూ మునిరాబాద్‌కు జాగ్ జలపాతాల ద్వారా త్వరలో ఎక్కువ విద్యుచ్ఛక్తి లభిస్తుందని చెప్పారు

ప్రస్తుతం మునిరాబాద్‌కు వస్తున్న విద్యుచ్ఛక్తి సరిపోదు, దీనిని హెచ్చించాలని ఇటీవల హయిద్రాబాద్ ప్రభుత్వం మైసూరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది తుంగభద్ర హైడల్ ప్రాజెక్టు తయారై హయిద్రాబాద్‌కు కొండేళ్ళలో స్వంత విద్యుచ్ఛక్తి లభించేవరకు జాగ్ జలపాతాలనుండి విద్యుచ్ఛక్తి సరఫరా కొనసాగించబడునని తెలుస్తున్నది

మైసూరు ప్రభుత్వం ఈ విధంగా హయిద్రాబాద్‌కు అదనపువిద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య అన్నారు. మునిరాబాద్‌కొరకు మైసూరునుండి ఇంతకు ముందే విద్యుచ్ఛక్తినిపొందిన హైద్రాబాద్ ప్రభుత్వం తన అవసరాలకు మరింత పవర్‌ను జోగ జల పాతాలనుండి ఇవ్వాల్సిందిగా మైసూరు ప్రభుత్వాన్ని కోరింది

కురుక్షేత్రంవద్ద 3 లక్షలమంది స్నానం

కురుక్షేత్రం, జూన్ 20

సూర్యగ్రహణ సందర్భములో నేటి ఉదయం యిక్కడగల సరస్సులో 3 లక్షలమంది స్నానం చేశారు వేదమంత్రాలు వల్లిస్తూ వారు పవిత్ర తటాకంలో జలకమాడారు

కొద్ది నిముషాలలో తప్పించి గ్రహణ సందర్భంలో సూర్యుడు కనిపిస్తూనే ఉన్నాడు

కొత్తరకం కోడి పెట్ట

మద్రాసు, జూన్ 22

ప్రభుత్వ కోళ్ళపెంపకపు పరిశోధనా కేంద్రం యిక్కడ "మద్రాసు బ్లూ" అనే క్రొత్త రకం కోడిపెట్టను రూపొందించినది ఇది సరాసరి సంవత్సరానికి 50 గుడ్లు గాక 130 గుడ్లు పెడుతుంది

చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి మరియు విశాఖపట్నం జిల్లా డెంకికోళ్ళఫారం బ్రీడింగ్‌తో ఎర్పాటు చేయబడిన ఈ కొత్తరకం కోడి రోగనిరోధక శక్తిని కలిగి ఉండటమేగాక పెద్దపరిమాణంలో మంచిగుడ్లను పెడుతుంది

వివిధబస్తీ కాంగ్రెసు కమిటీల ఎన్నికలు

హయిద్రాబాద్, జూన్ 21

ఖైరతాబాద్ బస్తీ కాంగ్రెసు కమిటీకి శ్రీ పి నరసింహ ముదిరాజ్ అధ్యక్షుడుగా, అరుట్ల వెంకయ్య ముదిరాజ్ కార్యదర్శిగా అర్జునరావు ముదిరాజ్, చంద్రారెడ్డి, రాంరెడ్డి రఘునాథరావు, వంగాంజనన్న, జగన్నాథ్, లక్ష్మయ్య సభ్యులుగా ఎన్నికైనారు

బోయిగూడకర బస్తి [బేగంపేట] కాంగ్రెసు కమిటీకి అధ్యక్షుడుగా శ్రీ బి గంగారాం కార్యదర్శిగా నరసిం హా ఎన్నికయ్యారు

ఎల్లారెడ్డిగూడ [జి వార్డు] కాంగ్రెసు కమిటీకి అధ్యక్షులుగా కె రాజయ్య కార్యదర్శిగా బి యాదకుమార్ ఎన్నికయ్యారు సభ్యులుగా కె బాబయ్య, కె బాబయ్య, ఎ బాబయ్య సి రామస్వామి, సి ముత్తయ్య, సి. సాయన్న; జి గండయ్య

గౌలిగూడ బస్తీ కాంగ్రెసు కమిటీకి అధ్యక్షుడుగా బి అంజయ్య, కార్యదర్శిగా ఎం ఈశ్వరయ్య మరి 8 గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

99 రోజుల ఉపవాసం!

మార్సిల్స్, జూన్ 21

గాజు గదిలో కూర్చుండి మార్చి 16 నుండి 99 రోజుల ఉపవాసదీక్షముగించుకొని ఫకీరుబర్మన్ నిన్న బైటికివచ్చాడు ఇంతకాలం గదిలోబంధితుడై పద్మాసనముగా తిరిగివచ్చిన వారు ఇంతకు ముందెవరూ లేనందున ఇది ప్రపంచ రికార్డుగా పరిగణించబడుతున్నది

ఇంతకు ముందొకరు 91 రోజుల బిడుగంటులపాటు ఈ విధంగా ఉపవాసం చేశారు ఫకీర్ బర్మన్ 99 రోజుల ఉపవాసానంతరం ఇర్వురుమి కుల సహాయంతో గాజుగది బయటికి వచ్చారు అతడు చాల నీరసంగా ఉన్నాడు ముందు 70 కిలోగ్రాములుండే బరువు ఇరవై నాలుగు 44 కిలోగ్రాములకు తగ్గింది

ఈ 99 రోజుల ఉపవాస దీక్షలోను అతడు 300 వీటర్ల ఉప్పునీటిని మాత్రమే గైకొన్నారు ఆయన తనకాళ్ళపై తాను నిలబడటానికి కొన్ని రోజులు పడుతుంది

రాజ్యసభకు ఉప ఎన్నిక

ఆంధ్ర శాసనసభ యెన్నుకోవలసిన స్థానం

న్యూఢిల్లీ, జూన్ 21

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య రాజీనామా చేసినందున రాజ్యసభలో నిర్వహించిన ఖాళీకి ఆంధ్రశాసనసభ జూలై 29 లోగా ఒక సభ్యుని ఎన్నుకోవాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వు చేసింది

జూలై 2 వ తేదీలోగా నామినేషనులు దాఖలుచేయాలి స్క్రూటినీ జూలై 4 న జరుగుతుంది ఉపసంహరణ కడువు జూలై 7, పోలింగ్ జూలై 20 న జరుగుతుంది

ఈ ఉప ఎన్నికలో ఆంధ్రశాసనసభ కార్యదర్శి శ్రీ జి వి చౌదరి రిటర్నింగ్ ఆఫీసర్ గా పనిచేస్తారు

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల కలహం

సభ్యత్వ ప్రచార సందర్భంలో

విజయవాడ, జూన్ 21

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు ప్రారంభించిన సభ్యత్వ ఉద్యమాలు ఇరువర్గాల వాలంటీర్ల కలహానికి దారి తీసినవి ఫలితంగా గవర్నరుపేటవద్ద ఇరువురికి తీవ్రంగా గాయాలు తగిలినాయి.

గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చుకొన్నారు ఒకనిని అరెస్టు చేసి పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు

[యు పి- ఐ]

భారతీయునికి ప్రపంచ వైజ్ఞానిక సంఘం ఫెల్లోషిప్పు

న్యూఢిల్లీ, జూన్ 21

విద్యాధునస్తత్వశాస్త్రంలో కృషి చేయడానికి ఒక భారతీయ పౌరునికి ఫెల్లోషిప్పు యిస్తామని ప్రపంచ వైజ్ఞానిక సంఘం భారత ప్రభుత్వానికి తెలియచేసిందని కేంద్రవిద్యామంత్రిత్వశాఖ నేడు ఒక పత్రికా ప్రకటన చేసింది. పంపబడే అభ్యర్థి బాంకాక్ [థాయిలాండు]లోని ఆంతర్జాతీయ కాలజ్ఞానతత్వశాస్త్రపరిశోధన కేంద్రంలో [1955-53] 12 నెలలు శిక్షణ పొందుతారు

అభ్యర్థులు విద్యాశాస్త్రం, విద్యాధునస్తత్వశాస్త్ర, సాంఘిక శాస్త్రం, సాంఘిక సేవలలో కనీసం యమ్ ఏ లేక యమ్, ఎస్ సి డిగ్రీకలిగి ఉండి టీచరుగానగాని హెడ్‌మాస్టరుగా గాని, ట్రెయినింగు కాలేజి లెక్చరరుగానగాని, లేక బోధనాపద్ధతులను తియారుచేయడంలోగాని, నిర్వహించడంలో గాని కనీసం సంవత్సరాల అనుభవం కలిగిఉండాలి పై అర్హతలుకలిగిఉండి విశ్వవిద్యాలయాలు, లేక బాటికి పోలిన ఏ విద్యా సంస్థలు లేక కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి ఉద్యోగం యిస్తామనే హామీతో సిఫారసు చేయబడి వుండాలి

దరఖాస్తుఫారాలు, యితర వివరాలకు పైన పేర్కొన్న వారిద్వారా గాని, భారతప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ సెక్రటరీ గారి కార్యాలయం [శాస్త్రి భవన్]లో గాని పొందవచ్చును దరఖాస్తులు 1955 జూలై 15 లోగా పంపాలి.

యానాంలో ఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థుల పక్షగ్రీవ ఎన్నిక

కాకినాడ, జూన్ 21

యానాం మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు 12 గురు జూన్ 25 వ తేదీన ఎన్నికైనట్లు ప్రకటించబడుతారు వారికి ఎవరూ పోటీలేరు-

పుదుచ్చేరి ప్రాంతీయ శాసనసభకు యానాంనుండి గల రెండు స్థానాలకు రెండే నామినేషన్లు దాఖలు చేయబడినవి

ఎ పి సి సి సూచనలతో శ్రీ కుళ్ళిపూడి వళ్ళంరాజు ఎం. ఎల్ ఏ- నిన్న యానాంకువచ్చి కాంగ్రెసు అభ్యర్థుల నామినేషన్లను పర్యవేక్షించారు- శ్రీయుతులు కామిశెట్టి వరకు రావు వరప్రసాదరావు, యెర్రా జగన్నాథరావు పుదుచ్చేరి శాసనసభకు యానాంనుండి అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలుచేశారు- వేరే నామినేషన్లు లేనందున వీరిరువురూ ఎన్నికైనట్లు ప్రకటించబడుతారు-

యానాం మునిసిపల్ కౌన్సిలకు కింది 12 మంది కాంగ్రెసు అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు క్రియతులు కె పి- వరప్రసాదరావు యర్రా జగన్నాథరావు, ఆర్- వెంకన్న, కె- సూర్యప్రకాశరావు, పి- వి- రామ్‌దాస్ వజీర్ అహ్మద్, కె వెంకటరత్నం, జి వెంకటరత్నం, కె గంగాధరం; కె భైరవస్వామి, కె వెంకన్న, కె కాపురాజు

కృష్ణలో విద్యార్థుల విషాద మరణం

విజయవాడ, జూన్ 21

ముగ్గురు విద్యార్థులు కృష్ణానదికి స్నానానికి వెళ్ళి విషాద మరణానికి గురిఅయ్యారు- వారిపేర్లు ఎల్- రామకృష్ణారావు (18) ఎం- సత్యనారాయణ (17), కుబ్బారావు (16), ఈ ముగ్గురు గత మార్చిలో ఎస్- ఎస్- ఎల్ పరీక్షకు వెళ్ళారు- సూర్యగ్రహణానంతరం స్నానం చేయాలని వీరు నదికి వెళ్ళారు కాని ఈదుడిగాలిలో చిక్కుకొని కొట్టుకొని పోయారు- తమవాళ్ళ వెదకేవారి కరిరాలు తీయడం జరిగింది-

సోవియట్ ఇండియా సహకారం

బహిరంగసభలో నెహ్రూ, బుల్గానిన్ ప్రసంగాలు

మాస్కో, జూన్ 21

భారత ప్రధాని నెహ్రూ, సోవియట్ ప్రధాని బుల్గానిన్ క్రెమ్లిన్ కాంగ్రెస్ హాలు బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రపంచంలో వ్యాపించియున్న ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి దోహదం చేసే ప్రకటనలు చేశారు. డైనామో స్టేడియంలో జరిగిన ఈబహిరంగసభలో మూడు లక్షలుంది సోవియట్ పౌరులు పాల్గొన్నారు

తన దేశంపంచశీలకు పూర్తిగా ఆమోదిస్తున్నదని, అ సూత్రాలు శాంతి పరిపోషణకు రాజమార్గాలని మార్షల్ బుల్గానిన్ అన్నారు రాజున్న జనీవా సమావేశంలో ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి తన దేశం శక్తికొలది ప్రయత్నిస్తుందని బుల్గానిన్ ప్రకటించారు ఉన్నత దౌత్యాధికారుల అనులు జరపడానికి మాదేశం, ప్రభుత్వం కృషి చేస్తుంది మా ప్రజలు యుద్ధాన్ని కోరరు ఉన్నత జీవనానికి తమ స్వంత విధానంలో పని ప్రయత్నిస్తున్నారు" అని ఆయన ప్రకటించారు

ప్రధాని నెహ్రూ బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇండో-సోవియట్ సహకారం అవసరమని, రష్యా సహాయంపై ఎట్టి ఒత్తిడీ లేదని ప్రకటించారు-

లండన్‌కు రావలసిందిగా బ్రిటిష్ ప్రధాని ఈడెన్ ఆహ్వానించినందున శ్రీ నెహ్రూ జూలై 10 న లండన్ వెళ్ళవచ్చునని యిప్పటి నెహ్రూ-బుల్గానిన్ చర్చల అగ్రరాజ్య చతుష్టయసమావేశానికి ప్రారంభ చర్చలుగా ఉంటాయని భావించబడుతున్నది

ఎల్. ఎన్. గుప్త కుమారుని వివాహం

హయిద్రాబాద్, జూన్ 22

ప్రజాసోషలిస్టు ఎం పి ప్రా॥ కిషన్‌చంద్ కుమార్తె శాంతకుమారికి విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్ ఎన్ గుప్త కుమారుడు ప్రేంప్రకాశ్‌గుప్తకు వివాహం జూలై 24న హయిదరాబాదులోని కిషన్‌చంద్ యింట జరుగుతుంది

కర్నూలులో రాష్ట్రపతి

దారి పొడుగునా స్వాగతాలు

కర్నూలు, జూన్ 21

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ తుంగభద్ర డాం ప్రక్కన కర్నూలు మీదుగా వెడుతూ యిక్కడ కొంత సేపు విశ్రమించారు

ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు యిక్కడకు 35 మైళ్ళ దూరం ద్రోణాచలంలో రాష్ట్రపతిని కలిసి ఆయన ప్రత్యేక సెలూన్‌లో గుంతకల్లు జైలు స్టేషన్‌వరకూ వచ్చారు

కర్నూలు స్టేషన్‌లో నేటిఉదయం ఆంధ్రగవర్నర్ మిలటరీ కార్యదర్శి మేజర్ నంబియార్, పోలీసు డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ ఎ కె కె నంబియార్ కూడ రాష్ట్రపతిని కలిశారు పెల్లవారుజామున 4 గంటలకుండేప్రజలు రాష్ట్రపతిని సందర్శించడానికి స్టేషన్‌వద్దకు చేరారు

దోర్నాలవద్ద ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు రాష్ట్రపతికి స్వాగతమిచ్చి పుష్పమాలాలంకృతుల్ని చేశారు, ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు శ్రీ గోపాలరెడ్డి, బూర్గుల రామకృష్ణారావుగారలతో మాట్లాడుచు డా॥ రాజేంద్రప్రసాద్ ప్లాట్‌ఫారంపై 10 ని ము పాలు గడిపారు.

రాష్ట్రపతి ఆంధ్రలోని వాతావరణ పరిస్థితుల వివరాలు అడిగారు-1931లో తాను ఆంధ్రలో పర్యటించానని అప్పుడు కర్నూలుకుకూడవచ్చానని రాష్ట్రపతి అన్నారు

తిరిగి కర్నూలును సందర్శించవలసిందిగా గోపాల్ రెడ్డిగారు రాష్ట్రపతిని ఆహ్వానించారు

గతసంవత్సరం తాను బెంగ్లూరులో స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొన్నానని, ఈ సంవత్సరం దక్షిణదేశంలోని ఎదోఒక రాష్ట్రరాజధానిలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని గడపాలనుకొంటున్నానని, అది కర్నూలే కావచ్చునని రాష్ట్రపతి అన్నారు. ఆగస్టులో వాతావరణం అనుకూలంగా ఉంటుందనేఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు

తర్వాత రాష్ట్రపతి ప్లాటుఫారముపై కొన్ని అడుగులనడచి పెద్ద జనసమూహం చేరియున్నచోటుకు వెళ్ళారు ప్రజలు పెద్దగా హర్షధ్వానాలు చేశారు

రాష్ట్రపతి తర్వాత నుంటకల్లులో నిలిచాక నుంటకల్ ప్లాటుఫారంపై ఉదయంనుండే వచ్చి కొన్ని వేలమంది ప్రజలుచేరారు రైలుస్టేషన్ చేరేవేళకి రాజేంద్రప్రసాద్‌కిజై అనే నినాదాలు మిన్నుముట్టాయి ఆంధ్రముఖ్యమంత్రి గోపాలరెడ్డి, కలక్టర్ కె కొండల్ రావు, శ్రీ నందానారాయణప్ప, ఎం ఎల్ ఏ మరికొందరు మునిసిపల్ కౌన్సిలర్లు హాజరై రాష్ట్రపతిని పుష్పమాలాలంకృతుల్ని చేశారు

తుంగభద్ర హైలెవెల్ కాలువ పర్యాటకశాఖ మంజూరి చేయవలసిందనికోరుతూ ఆంధ్ర శాసనసభ్యులు కొందరు రాష్ట్రపతికి మెమోరాండం సమర్పించారు

బళ్ళారి పట్టణములో కూడ రాష్ట్రపతికి ఘనస్వాగతమియ్య స్వాగతమివ్వబడింది స్టేషన్ ప్లాటుఫారము నిండా వేలాదిజనులు చేరారు

తరువాత హోస్పేటకువెళ్ళినరాష్ట్రపతి రాత్రి ఒకబహిరంగసభలో ప్రసంగించారు హంపి శిథిలాల సందర్శన, మైసూరు ప్రభుత్వవిందులో పాల్గొనడం రేపు రాష్ట్రపతి కార్యక్రమములో ఉన్నవి.

హుట్టిలో నిరాహారదీక్ష

రాయచూరు, జూన్ 21

హయిద్రాబాద్ బంగారు గనుల కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి నారాయణ కార్మికుల సమస్యలు దుస్థితి తీర్చడానికిగాను నిన్నహుట్టిలో ఉపవాసదీక్షను ప్రారంభించారు

కావున గౌరవనీయులగు విద్యాశాఖ డైరెక్టరుగారు మా దీనుల మొరనాలకించి, ఇరవ తరగతికై అనుమతి దయచేసి, వలయు ఉపాధ్యాయులను నియమింపజేసి, బాలురవిద్యాపురోగమనానికై మీరు కలిగించవలయునని మరిమరి ప్రార్థించుచున్నాము

రెండవతరగతి ఏర్పాటుకై వలయు పరికరముల ఖర్చులు మేము భరించుటకు సంసిద్ధులము తగుచర్య త్వరగా గైకొనగలరని ప్రార్థన

ఇట్లు
18-6-55 గ్రామ విద్యాసంఘ అధ్యక్షుడు
బుచ్చిరెడ్డి

లేఖావళి

ట్రైనింగ్ పొందుతున్న ఉపాధ్యాయులు

ఆర్యా!

ఈవిడు విద్యాశాఖవారు సెకండ్రీ ట్రెయినింగ్‌లో నున్న ఉపాధ్యాయులకు కరువుభత్యముకాని ఇల్లు కిరాయ కాని ఇవ్వవద్దని నిర్ణయించుకొన్నారు ఇంతకు పూర్వం ట్రెయినింగ్‌లోని ఉపాధ్యాయులకు పూర్తి జీతమే కాకుండా రు 7 ఇంటి కిరాయకూడా ఇచ్చేవారు నిరుడే ఇంటర్ ట్రెయినింగ్‌లోని ఉపాధ్యాయుల కరువు భత్యమునకు ఎనరుపెట్టవలెనని విద్యాశాఖ ప్రయత్నించినదికాని వితర్కయత్నములు 'టీచర్సు యూనియన్' కృషిచే నిరోధింపబడినవి ఈవిడు విద్యాశాఖ ముందరి కాళ్ళకే బందముపేసినది

ట్రెయినింగ్‌కు వచ్చే ఉపాధ్యాయులు దారాసుకులను రతపై ఆధారపడియున్న వారినీ పూర్తిగా విస్మరించి వస్తారని విద్యాశాఖవారు అనుకుంటున్నట్లు తోచుచున్నది ఒకవేళ అదే ఉద్దేశ్యమైతే ఉంటే ట్రెయినింగ్ పొందే ఉపాధ్యాయులకు నిర్బంధ శాస్త్రీయ నమ్యాసాత్మకము స్వీకారనియమము విధించియుంటే బాగుండిపోయేది

అనలేబిల్లా కార్యస్థానాలలోకక్కిన ప్రదేశాలకన్నా జీవన ప్రమాణము ఎక్కువ. అందులో బహు కుటుంబీకులైన మధ్య తరగతి ఉపాధ్యాయులు ధనవంతుల అలవాట్లు, పేదవాళ్ళ ఆదాయంతో అనలే అలజడిస్తూ యుంటే గోరుచుట్టుమీద రోకలిపోటు అన్నట్లు కరువుభత్యం ఇయ్యము, ఇంటికిరాయ లేదు అంటూ విద్యాశాఖ నిర్ణయము దీనివల్ల విద్యాశాఖ బడ్జెటులో మిగులు ఉండవచ్చునాని ఒక్కొక్క ఉపాధ్యాయునికి రెండేండ్లలో సుమారు (కిరాయ లేక) రూ 600ల నష్టం ఖాదినమాత్ర నిర్మాతలంటూ అందరూ తెగమెచ్చుకునే ఈ దదువు పంతుళ్ళలో అసంతృప్తి అందులో శిక్షణాశాలలలో నుండిన కాదు.

పై విషయాలన్నీ గమనించి విద్యాశాఖవారు ట్రెయినింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులకు [illegible] కిరాయ ఇవ్వాల్సినదిగా ఉత్తరవులు చేయగలరని ప్రార్థిస్తున్నాను

ఇట్లు
'ఒక ట్రెయినింగ్ పొందబోవు ఉపాధ్యాయుడు'
'0 6 55

దోమగ్రామ పాఠశాల

ఆర్యా,

మాగ్రామము దోమ (కాలూరు పరిగి) జిల్లా మహ

వివిధ ప్రాంతాలలో సూర్యగ్రహణం

మనిల్లా, జూన్ 20

సూర్యగ్రహణ సందర్భంలో మనిల్లా మరియు ఫిలిప్పైన్సులోని 200 మైళ్ళ ప్రదేశం 7 నిముషాల 3 సెకండ్లపాటు పూర్తిగా చీకటియయై పోయింది

బాంకాంగ్‌లో సంపూర్ణ సూర్యగ్రహణం

బాంకాంగ్‌లో నేడు సంపూర్ణ సూర్యగ్రహణం కావచ్చినది 10 గంటల 19 నిముషాలకు పరిపూర్ణమైన చీకటి ఆవహించినది 10 గంటల 10 నిముషాలకు వీధులలో దీపాలు వెలిగినవి

ఇండియాలో గ్రహణం

బొంబాయిలోను పుణెలోను, ఢిల్లీలోను, కోడైకెనాల్, ఎర్నాకులం మున్నగు చోటులలోని వివిధప్రాంతాలలో కారుమబ్బులవలన గ్రహణం కనిపించకుండాపోయింది-

హైద్రాబాద్‌లో

హైద్రాబాద్, జూన్ 20

హైద్రాబాద్‌లో నేటి ఉదయం కుండీ కారుమబ్బులు వ్యాపించడంవలన సూర్యగ్రహణాన్ని గమనించడం సాధ్యంకాలేదు సూర్యగ్రహణఫోటోగ్రాఫులు తీసుకోవడానికి మీనుకాలేక నిజామియా పరిశోధనాలయ అధికారి తెలియజేశారు

ఉదయం 7-16 కు ప్రారంభమైన గ్రహణం 9-28 కు విడిచింది

ఉభయనగరాలవాసులలో కొందరు ఉపవాసాలు చేశారు (స్వ వి)

భార్యాపిల్లల హత్య, ఆత్మహత్య

న్యూఢిల్లీ, జూన్ 20

భార్య ముగ్గురిపిల్లల్ని లోతైన కాలనీలో హత్యచేసినట్లు చెప్పుబడే పి-డబ్ల్యు డి లోని కాషియర్ మనమోహన్‌లాల్ అక్షయ్య చేసుకొన్నాడు అతని మృతదేహం ఘజియాబాద్‌వద్దగల రైల్వేలైనుప్రక్కన పడివుంది (యు పి ఐ)

నికోవాల్ సంఘటన

ఇండియాచే పరిహార అభ్యర్థన

కరాచి, జూన్ 21

నికోవాల్ సంఘటనలో చనిపోయిన ఆరుగురు భారత సైనికులు, ఆరుగురు సివిలియన్‌లకుగాను భారతప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వం నుండి మనూరు 12 లక్షల నష్టపరిహారాన్ని కోరినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వం ఇండియా అభ్యర్థనను యింకా పరిశీలిస్తున్నదని ఆ ప్రతినిధి అన్నారు

అమెరికాలో టెలివిజన్ స్థానం

మాంటిసిల్లో, జూన్ 20

క్లిఫ్టన్ యంగ్ అనే అతడు తన ఆరేండ్ల కుమారుని అమెరికా వ్యవస్థాపకులలో ఒకరైన థామస్ జఫర్సన్ స్వగ్రామమైన మాంటిసిల్లోకు తీసుకొని వెళ్ళి యిక్కడ విదైనా అసాధారణమైన విషయం ఉన్నదా అని ప్రశ్నించగా "అవును, యిక్కడ టెలివిజన్ లేదు" అని ఆబాలుడు జవాబు చెప్పాడు

మునీరాబాద్‌లో రాష్ట్రపతి

హోస్పేటలో ఘనమైన స్వాగతం

మునీరాబాద్, జూన్ 21

భారత రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్ తమ సోదరి మరియు ముఖ్యమంత్రి రామకృష్ణారావు కు మారి పద్మజానాయుడు గారల వెంట నేటి మధ్యాహ్నం మూడు రోజుల పర్యటనకై ఇక్కడికి వచ్చారు

హోస్పేట రైల్వేస్టేషన్‌లో తగలు 12-55కు ప్రసిడెంట్ రాజేంద్రప్రసాద్ దిగారు. మైసూరు ముఖ్యమంత్రి హనుమంతయ్య, వ్యవసాయ మంత్రి డా॥ నాగన్న గౌడ, గౌతులచ్చన్న బళ్ళారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహబూబ్‌నగర్ హైదరాబాద్ పి.డబ్ల్యు డి ఉపమంత్రి ఎమ్ ఎస్ రాజలింగం, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శివకుమార్ లాల్ చీఫ్ ఇంజనీర్ డి వి రావు గారలు రాష్ట్రపతికి స్టేషనువద్ద స్వాగతం చెప్పారు అధికార అనధికార ప్రముఖులకు పరిచయం చేయబడిన తర్వాత రాష్ట్రపతి, డా॥ వి రాదు కృష్ణారావు, హనుమంతయ్య తదితరులతో కొత్తగా నిర్మించబడిన అతిథి గృహం ఇంద్రభవనానికి వెళ్ళారు చేలాది ప్రజలు తోరణాలతోడనూ జైజై నినాదాలతో రాష్ట్రపతికి సుస్వాగతం చెప్పారు

హోస్పేట రాష్ట్రపతి రాక సందర్భంలో తోరణములు, పతాకములచే అలంకరింపబడినది వివిధ కూడలలందు కమానులు కట్టబడినవి

ఇంద్రభవనమునకు వచ్చిన తర్వాత హైదరాబాద్ ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు అధికారులను రాయచూర్ జిల్లా కలక్టర్ శ్రీ బాబుదేవరావును పరిచయం చేశారు రాష్ట్రపతికి సాయంత్రం కైలాస్‌లో ముఖ్యమంత్రి ఎర్పాటుచేసిన గార్డెన్ పార్టీలో రాష్ట్రపతి పాల్గొన్నారు దీనికి ఆంధ్ర హైదరాబాద్ ప్రభుత్వ మంత్రులు మరియు అధికార అనధికార [illegible]

కర్నూలుకు మద్రాసుగవర్నర్ శ్రీ ప్రకాశ

జూలై 7 న రాక

కర్నూలు, జూన్ 21

మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ జూలై 7 వ తేదీన యిక్కడికివస్తున్నారని నమ్మకంగా తెలుస్తున్నది

ఇక్కడ నాలుగు రోజులున్న తరువాత ఆయన జూలై 11 న మద్రాసుకు వెళ్ళిపోతారు ఇక్కడ ఉండగా శ్రీ ప్రకాశ ఆంధ్ర గవర్నర్ శ్రీ సి ఎం త్రివేదికి అతిథిగా ఉంటారు

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఉపఎన్నిక

కమ్యూనిస్టులు బలపరిచిన స్వతంత్రుని ఎన్నిక

చంద్రనగరం, జూన్ 20

కమ్యూనిస్టులు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ హిరేంద్రనాథ్ భట్టాచార్జీ, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బ్రహ్మజరణ్ ఘోషాను, ఫార్వర్డ్‌బ్లాక్, స్వతంత్ర అభ్యర్థుల్ని ఓడించి పశ్చిమ బెంగాల్ శాసన సభకు చంద్రనగర్ నియోజక వర్గం నుండి ఎన్నికైనారు

మాజీ ఫ్రెంచి స్థావరమైన చంద్రనగరానికి రాష్ట్రశాసనసభలో ఇరీనా నంతరం ఒక స్థానం కల్పించబడింది

సంస్కృత ప్రచారము

హైదరాబాద్, జూన్ 21

సంస్కృత భాషా ప్రచారశీల సభ-చిత్తూరివారియాజమాన్యమున గుంటూరులోని కార్యదర్శి శ్రీ నేతి సుబ్బారావుగారు ఇచ్చటికివచ్చి సంస్కృత భాషాభిమానుల ప్రోత్సాహముతో శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయమున సంస్కృతసమాలోచనము చేస్తామని చేసిరి మాజీవిద్యాసంచాలకులు శ్రీ పూర్ చంద్ గాంధిగారు అధ్యక్షత వహించగా శ్రీ వర్సా వెంకటేశ్వరరావుగారు శ్రీ యస్ నరసింహాయ్యంగారువందనభాషణ రంభించిరి శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మగారుమాట్లాడుతూ దక్షిణ భారతములో 60 కేంద్రములలో పైనభాషాప్రచారాన్ని తెలియజేశారు ఉద్యోగాలదృష్టితోకాక భారతీయ విజ్ఞానాన్ని ఆర్జించుటకు ఈ భాష నేర్చుకోవలెనన్నారు ప్రజల పండితుల సభా కార్యక్రమమునకు సాయపడినచో ప్రభుత్వమువారికి సుభముగా ఒప్పించవచ్చును పండితులుమరిచి కముగా బోధించి సంస్కృత పండితుల మక్కలుకుయారుచేయవలెనని కోరిరి

శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రిగారు మాట్లాడుతూ ఈ భాష బహుముఖమైనదనిఆంగ్లభాషకై మనవారుచేయు సంతర్పణి అవసరములేదని, సంస్కృత మూలగ్రంథములను చదివితే స్వల్పకాలములో పాండిత్యం రాగలదని చెప్పిరి అభిమానులైన పిన్నలుపెద్దలు హైందవ సంప్రదాయాలను విద్యాసంఘాలద్వారా తెలిసికొనుచూ జాతీయతను కాపాడుకొనవలసినదిగా కోరిరి

శ్రీ అనుములరామచంద్రశర్మగారుదేవదాయ ధర్మాదాయములనుండి కొంత ద్రవ్యమును కేటాయించి వివిధశాస్త్రములలోని సంస్కృతపండితులను పోషించినచో దేశమంతటను బహుళప్రచారము జరుగగలదని చెప్పిరి

శ్రీ డా॥ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు మాట్లాడుతూ ఆంగ్లేయ శాస్త్రగ్రంథములకన్న సంస్కృతశిల్ప వాస్తుశాస్త్రగ్రంథములవలన వ్యుత్పన్నత శాశ్వతనిర్మాణ కౌశలాన్ని సాధించవచ్చునన్నారు దీనికిఅనంతాచల్లోరా గుహలలోని కళాసౌష్ఠవమే తార్కాణమని చెప్పిరి

శ్రీమతి ఎల్లాప్రగడ సీతామహాలక్ష్మిగారు మాట్లాడుతూ ప్రతిదినము బాల బాలికలకు, ఉత్సాహవంతులైన వయోజనులకు సంస్కృతభాషా బోధనచేయు తరగతులను ఎర్పాటు చేయవలెనని

శ్రీ ఎన్ విశ్వనాథశాస్త్రిగారు, శ్రీ నుండేరావు హర్కారేగారు సంస్కృతప్రచారమునకు మనము ఎల్లరము పాటుబడవలెనని హెచ్చరించిరి

అధ్యక్షులయిన శ్రీ పూర్‌చంద్ గాంధిగారు ఈ విధంగా ఉపన్యసించిరి "నేను చిన్నవాడు అభ్యసించిన సంస్కృతాన్ని బట్టి నాకు అభిమానము కలిగినది. ఈ సమావేశమువలన నేను ఆనందభరితుడనైతిని మన నిత్యకృత్యములవలెనే సంస్కృత అధ్యయనము కూడ ప్రతివారికి అనివార్యమైనది నేను విద్యాసంచాలకునిగా ఉన్నప్పుడు సంస్కృతాన్ని విద్యా ప్రణాళికలో నిర్బంధనీయముగా చేయవలెనని ప్రయత్నించితిని కాని పరిస్థితులు అనుకూలించనందున విఫలుడనైతిని మనప్రయత్నమునకు విఘ్నములు కలిగినప్పుడు ఉత్సాహశక్తితో లక్ష్యాన్ని సాధించాలి కేంద్రప్రభుత్వం విద్యావిషయములో ఆయారాష్ట్రప్రభుత్వాలకు విచక్షణాధికారాన్ని యివ్వాలి సంస్కృతప్రచారం భారతదేశంలోనేకాక ఆ భగవద్గీతా వర్ష్యాదేశాలలో ఉన్నది దేశభాషలలో పాండిత్యం రావలెనంటే సంస్కృతము అవశ్యము దరువవలెను ఇందులో నవ్యత్వ సౌందర్యం తొణికిసలాడుతూఉంటుంది మానవికవ్యధలను పోగొట్టి చిత్తానికి శాంతిని ప్రసాదిస్తుంది డా॥ రాజేంద్ర ప్రసాద్ శ్రీ కె యు మున్షిగారలు సంస్కృతభాషా ప్రశక్తిని చాటుచున్నారు వారి ఆశయం ఆచరణలో ప్రతిఫలించాలని కోరుకున్నాను ప్రజాప్రభుత్వంలో సాంఘికశక్తి బలవత్తరము గాన సంస్కృతభాషాభిమానులు, పండితులు సంస్థలు అధునాతన ప్రచార సాధనాలను చేపట్టి ప్రభుత్వానికి ప్రబోధించవలెను

శ్రీ ఎన్ నరసింహాయ్యంగారు అధ్యక్షులుగాను, శ్రీ వర్సా వెంకటేశ్వరరావుగారు ఉపాధ్యక్షులుగను, శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మగారు కార్యదర్శిగను, శ్రీ వరాయుకవి కృష్ణమూర్తిశాస్త్రిగారు, శ్రీ యమ్ చంద్రశేఖరశాస్త్రిగారును సహాయకార్యదర్శులుగను గల కార్యవర్గమునెన్నుకొని మించిరి. శ్రీ నేతి సుబ్బారావుగారి వందన సమర్పణముతో సభ ముగిసెను.

భర్తకు మత్తుకలిగించి భార్య అపహరణ

బొంకాంగ్, జూన్ 23

ఒక వివాహిత శ్రీనివాసమూర్తిపాడనే పేరుపై కర్నాటక ప్రాంతానికి చెందిన ఒక యువకుడు అపహరణ చేయబడినాడు

భార్యాభర్తలు కలసి ఉండగా అందుభర్తకు మత్తుమందుకలిగించి మరుకలిసిన తేనీరుతాగి అతడు మైమరచి పడిపోయేటట్లు చేసినదని చెప్పబడుతున్నది తరువాతవారిరువురినీ టాక్సీలో తీసుకొనివెళ్ళి అందుభర్తను మైమరచిన స్థితిలోనే గోల్కొండపడ్డపేల్ మెంటుపై విడిచారు

కేవలం నాలుగేండ్ల అనుబంధం అరిష్టయిన వ్యక్తి ఎస్ప్లనేడ్ కోర్టులో శ్రీఎం నర్సుల్లా ముందు హాజరుపరచబడి జామీనుపై విడుదలచేయబడినాడు.

మారణాయుధాల నిర్మాణంలో పోటీ

వ్యక్తిచెప్పాలని ఐసెన్‌హోవర్ ఉద్ఘాటన

సాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 21

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ బుధ్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 10 వ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ ఒకరి కొకరు పోటీపడి మారణ ఆయుధాల్ని తయారు చేయడం నిరసించాలనన్నారు కేవలం ఆయుధాల తయారివలనే శాంతి ఎప్పుడదని ప్రపంచానికంతా తెలుసునని ఆయనన్నారు

శాంతి పరిపోషణకుగాను న్యాయం నిజాయితీ, పరస్పరం అర్థంచేసుకోవడం, ఒకరొకరు గౌరవించడం అవసరమన్నారు

రాజకీయ బాధితులకుభూములు

ఆంధ్రలో బంజర్లసమస్య పరిశీలనకు కలక్టర్ల సమావేశం

మద్రాసు, జూన్ 22

గుంటూరు, కృష్ణా, నెల్లూరు ఉభయగోదావరి జిల్లాల కలక్టర్ల ప్రాంతీయ సమావేశం జూన్ 27 వ తేదీన గుంటూరులో జరుగుతుంది ఆంధ్రరాష్ట్రంలో రాజకీయబాధితులకు భూమి కేటాయింపుకు సంబంధించిన సమస్యల్ని రొంపేరు బంజరుభూముల పంపిణీ సమస్యల్ని ఈ సమావేశం చర్చిస్తుంది

రెవిన్యూమంత్రి శ్రీ కల్లూరిచంద్రమౌళి అధ్యక్షత వహించే ఈ సమావేశానికి రెవిన్యూశాఖ కార్యదర్శి ఎం జి రాజా, రెవిన్యూబోర్డు సభ్యులు ఉన్నికృష్ణన్, ఎం పి పాయ్‌కూడ హాజరవుతారు

రాష్ట్రపతి అభినందనలకు ఆఫ్ఘనిస్థాన్ రాజు జవాబు

న్యూఢిల్లీ జూన్ 18

ఆఫ్ఘనిస్థాన్ జాతీయ దినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ పంపిన అభినందనల సందేశానికి ఆఫ్ఘనిస్థాన్ రాజు మహమ్మద్ జాహిర్ క్రింది జవాబు పంపారు

'ఆఫ్ఘనిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో మీరు పంపిన అభినందనలకు నేనెంతో ఆనందభరితుడ్నయ్యాను మీకు యువారోగ్యాలనూ, ఉన్నతమైన భారతజాతి శ్రేయస్సునూ కోరుకూ నేను పంపుకున్న హృదయపూర్వక శుభాకాంక్షలను స్వీకరించమని నా ప్రార్థన

వాణిజ్యవ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశ్వర కటాక్షపత్రం

(కల్దూరకేట్లు)

హైదరాబాద్ 22-6-1955

120 శేర్ల వల్లా ఇక్కడింతికి

పసుపు	180 0 200 0-0
పెసర్లు	27 0 0 28-0 0
దొడ్డబియ్యం	32 8-0 34 8 0
నెంబర్లు	30 0-0 38 0 0
సాంబార్లు	44 0-0 48 0 0
తూకలు	22 0 0 25 0 0
గొట్టిబియ్యం	30-0-0 31-0-0
కందులు పెద్దవి	28 8-0 31-0-0
కందులు చిన్నవి	27 8 0 23-0-0
మినుములు	36-12 0 41-13 0
లంకలు	21-8-0 22 0 0
పెసలు	23 12-0 25 0 0
ఉలవలు	19 0-0
బెల్లం	25 0-0 29-0-0
తెల్లజొన్నలు	20-8-0 24 0-0
మిరపకాయలు	100-0-0 120 0-0
ఉల్లిగడ్డకొత్తది	13-0 0 13-0 0
చింతపండు	33-0-0 38 0-0
కుసుమలు	27-0 0 28-0-0
తెల్లనువ్వులు	55-0 0 65-0-0
ఇలాతిలులుకదిన్నది (నం॥3)	35-8-0
బోధనశక్తి (నం॥13)	87 8-0
ఆముదాలు	28-6 029 0 0
పెద్దకరవన్ను	41-0-0 42-0-0
చిన్నకరవన్ను	36 0 0 37-0 0
కనకవన్ను	32 0-0 33 0-0
పెనరవన్ను	36 0-0 37-0-0
మిసువన్ను	57-0-0 60-0-0
లంకపిండి	30 0 0

16 శేర్ల మణుము

ధనియాలు	8-8 0 9-8-0
జీలకర్ర	3-0-0 3-8 0

12 శేర్ల మణుము

అల్లం	8-0-0 9 0-0
యెల్లిగడ్డ	3 0 0 4 8-0
పచ్చిమిరపకాయ	9-14 0

40 శేర్ల మణుము

నెయ్యి	85 0-0 101 0 0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవారు కలుపవచ్చును. కొన్నవారు కలుపవచ్చును

భూదాన ప్రచారం

సుల్తాన్‌బాద్, జూన్ 22

తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రరావు, భూదాన సేవకులు శ్రీ యం డి జగన్నాథం గారలు ఎలిగేడు, సర్సాపూర్ గ్రామాలలో పర్యటించారు

ఈ గ్రామాలలో జరిగిన బహిరంగ సభలలో భూదానం, సంపత్తి దాన ఉద్యమాల ఆశయాలు వివరించబడినవి గ్రామస్థులు ఇట్టి ఉద్యమాలలో పాల్గొనడానికి అంగీకరించారు యెలిగేడు చేతేతనహకారసంఘానికిచెందిన కార్యకర్తలు ఈ విషయమై మరింత శ్రద్ధను కనబరిచిరి

విదేశాలలో 'అన్నపూర్ణ'

నెలకొల్పు మహిళల ఆహార కౌన్సిల్ ప్రణాళిక

న్యూఢిల్లీ, జూన్ 20

"అన్నపూర్ణ" కేంద్రీయాలను విదేశాలలోకూడ తెరవడానికి అఖిల భారత మహిళా కేంద్ర ఆహారసంఘం ఒక ప్రణాళికను రూపొందించినదని సంఘ అధ్యక్షురాలు శ్రీమతి లీలా దేశ్ మున్షీ యిక్కడ జరిగిన కన్వెన్షన్ వాడీ సమావేశంలో ప్రకటించినది

రేడియో

హైదరాబాదు

411.0 మీటర్లు (730 కిలోసైకిళ్లు)

శుక్రవారం, జూన్ 24

ఉ॥ 6-50 *సుప్రభాత్ [రి] 6-55 కార్యక్రమ సమీక్ష 7-00 తె వా, 7-15 వి వి భరతకాలక్ 7-45 బహుళ్ అలీ బృందం: కవాలీ, 8-00 ఆం వా, 8 15 హిం వా, 8-30 ఘులామ్‌సద్దిక్ ఖాన్, ఖయాల్ 8 50 నాగేశ్ గణేశ్ దివాన్ సితార్ 9 00 ప్రసారసమాప్తి

మ॥ 12 30 *మధ్యాహ్న (రి), 12-50 మ వా, 1 00 మహిళా సమాజము కుటుంబ ఆదాయ వ్యయాలకు సరిపెట్టుట పరిచయము నా అభిమానవలన ప్రభాకరము ప్రసంగము పేర్ రంగము నాటిక రచన - బి సరస్వతీదేవి 1 45 పమోలీ (రి) 1-50 తె వా, 2 00 ప్రసారసమాప్తి

సా॥ 5-00 *ఘులామ్ సిదిక్ ఖాన్ ఖయాల్ 5-45 బహుళ్ అలీ, బృందం కవాలీ 6-00 మహాటీలో కార్యక్రమము 6 30 పరోడ్ సితార్ (రి), 6 40 స్థానికప్రకటనలు 6-45 గ్రామసీమ చేతభక్తిగీతాలు (ఎ రి), 7-00 తె వా, 7-15 గ్రామసీమ వ్యవసాయ, పశు, ఆరోగ్యవిషయములపై మీఉత్తరాలకు జవాబులు 7 45 క వా, 8 00 మద్రాస్‌వలె 9-00 ఆం వా, 9-15 ఉ వా, 9-30 పరల్ సంగీత్ (ఎ రి), 9 40 బహుళ్ అలీ, బృందం కవాలీ 10-00 నాగేశ్ గణేశ్ దివాన్ సితార్ 10 10 ఘులామ్ సిద్దిక్ ఖాన్ 10 30 *ప్రసార సమాప్తి.

ఆధునిక రోమియో జూలియట్‌లు

రోమ్, జూన్ 21

ఆధునిక రోమియో మరియు జూలియట్‌లు షేక్స్‌పియర్ పాత్రలవలెనే విషంతాగి మరణించారు

ఇక్కడకు దగ్గరలోనున్న పాల్మి పట్టణంలో వారియారోజా పోయి నిల్లాతనే 20 ఎండ్లయువతి తనపైప్రేమ కనబరచిన రోమియోవద్ద రోమియోతనే 27 ఎండ్లయువకుని పిలిచి నంచిమండి రివాల్వర్ నుతీసి తుపాకితో కాల్చింది రోమియోకు తీవ్రంగా గాయాలు తగిలి, తిరిగి ఆమెను కాల్చాడు

రోమియోస్నేహితుడొకడు సాయుధుడై వెళ్ళగా అతని వెంటకూడ కాల్చింది

ఈ కాల్పుల్ని నిలుపుచేయబోయిన పట్టిన యువకులు ఎడుగురు గాయపడ్డారు

రోమియోను ఆసుపత్రికిగొనిపోయి మోరియారోజాను అరెస్టుచేశారు

గమనిక

హైదరాబాదు రాష్ట్రములో, హైదరాబాదు, సికింద్రాబాదు నగరముల యందు ఉన్న

శరణార్థుల ఆస్తి బంగ్లాల బ్రహ్మాండమైన వేలం.

25-6-1955 నుండి 28-6-1955 వరకు

మరియు

5-7-1955 నుండి 6-7-1955 వరకు.

ఇండియా ప్రభుత్వ పునరావాస మంత్రిత్వముయొక్క ప్రాంతీయ సెటిల్మెంటు కమీషనర్, కంట్రాక్టర్ బిల్డింగ్ మూడవ అంతస్తు నికల్ రోడ్, బలార్డ్ ఎస్టేట్ బొంబాయి శరణార్థుల ఆస్తి బంగ్లాలు నేబ్లగ్గుమ్ స్టెచ్చుంగ్ ప్రర్మాబ్రదర్స్ లిబర్టి బిల్డింగ్స్, హయిద్రాబాద్-(ద) ద్వారా 25-6-1955 నుండి 28-6-1955 వరకున్నూ మరియు 5-7-1955 నుండి 6-7-1955 వరకున్నూ జరుపుదురు ఎచ్చటనైనా నివసించు భారత పౌరులందరు నిర్వాసులతో సహా, ఈ వేలంలో పాలుగొనవచ్చును వేలంయొక్క వివరములు మరియు ఆస్తులకు సంబంధించిన వివరములు బొంబాయి ప్రాంతీయ సెటిల్మెంటు కమీషనరు కార్యాలయములోగాని హయిద్రాబాదు (ద) నిర్వాసుల ఆస్తి కస్టోడియన్ కార్యాలయములోగాని లేక పైన చెప్పబడిన ఆక్షనరుల కార్యాలయమందు గాని దొరకగలవు

పై ఆక్షనీరులతో ముందుగా ఏర్పాటుచేసుకొని, ఆస్తులను పరిశీలించవచ్చును

సం॥ యస్. యన్. వర్మ

ప్రాంతీయ సెటిల్మెంటు కమీషనరు, బొంబాయి,

A C 372 (25)

PANDIT NEHRU'S VISIT TO USSR

Prime Minister Nehru has gone to the Land of Socialism to see the things with his own eyes

You can know the same things from here itself by reading books and periodicals fromSoviet Union which faithfully depict the heroic struggles of the Soviet people for reduilding and reconstructing their great country for Peace, Prosperity and Communism

Please pay a visit to:

PEOPLE'S BOOK HOUSE

NizamshahiRoad Hyderabad D

పెండ్లిండ్ల కొరకు

ప్రత్యేకించి నూతన చీరెలు

బెనారస్, బెంగుళూరు, కంచి, కోయంబత్తూరు, నాగపూర్, పోచంపూర్, బొంబాయి. ప్రింట్, బ్లాన్‌పీసెస్, మరియు ఇతర వస్త్రములు

యస్. నరసింలు. క్లాత్ మర్చంట్.

సుల్తాన్‌బజార్. (కోఠివద్ద) హయిద్రాబాదు

A A

నేటిరాత్రి నేటిరాత్రి

ధైర్యసాహసములతో నిండిన అద్భుత గాథ,

భగవాన్ ఆర్ట్ ప్రొడక్షన్స్ కానుక.

'ప్యార - దుష్మన్'

తా॥ నాదిర, జైరాజ్, కుమ్, సులోచన, భగవాన్.

నిర్మాత దర్శకుడు భగవ సంగీతము నిస్సార్

రాయల్ ప్యారమౌంట్

సికింద్రాబాద్.

హయిద్రాబాద్ హయిద్రాబాద్.

లిమిటెడ్ రిలీజ్.

నర్గున్‌వాలా వారి

'పరిచయ్'

తా॥ అభి ప్రణితి, నజ్జా, శశికల,

త్వరలో తెరువబడును.

అజంతా టాకీస్

క్లాక్‌టవర్ దగ్గర, సికింద్రాబాదు

విడుదల తేదికై నిరీక్షించుడు.

సిల్వర్‌స్క్రీన్ రిలీజ్.

నేటి రాత్రి 6 వ సంయుక్త వారము నేటి రాత్రి

గోకుల్ పిక్చర్స్ వారి

'పది వేగరిగజులు'

తా॥ అంజలి, జమున, ఛాయాదేవి, ఇందిరాచార్య, అమర్‌నాథ్, కుటుంబరావు

సాగర్ ప్యార డైజ్ చౌదరి సుందర్

హయిద్రాబాదు సికింద్రాబాదు వరంగల్ ఖమ్మంమెట్టా.

చమ్రియా డిస్ట్రిబ్యూటర్స్.

నేటి రాత్రి ప్రఖ్యాతివహించిన 91 వ రోజు నేటి రాత్రి

దయచేసి పోషకులు జ్ఞాపకముంచుకొనుడు ప్రఖ్యాత హార్‌టెస్లి నృత్యమును నేటినుండి కలరులో చూపబడును

సారథి చిత్రం

రోజులు మారాయి

(తెలుగు)

తారలు - నాగేశ్వర్‌రావు, సి. యస్. ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి

రాజేశ్వర్ సికింద్రాబాద్ రాజరాజేశ్వరి వరంగల్.

నేడు 2-30, 6-30, 9-30 గం॥

3 వ వారము భారత్ కరీంనగర్ మరియు చంద్రకాంత్ రాయ్‌చూర్

Cima ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

ప్రకటన

ది నిజాంసుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్,

మా ఏజంట్లుగాని వారు కనీసము 110 బస్తాలుకొను వారికికూడ హైదరాబాదు రాష్ట్రములో మా యొక్క ప్రస్తుతపు ధరలు నియామక ములమీద చక్కెర అమ్ముటకు ఆర్డర్లు బుక్ చేస్తామని ఇందుమూలముగా తెలియచేయడమైనది ఈ ఆర్డర్లమీద ఏజంట్లుగాని వారికి కమీషన్ దొరకదు.

మేనేజింగ్ ఏజంట్లు

ఆబిడ్ రోడ్
హైదరాబాద్

గ్రామ వార్తలు

ఉచిత దానం

దొంగల సింగారం జూన్ 19

వరంగల్ జిల్లా పర్కాల తాలూకా దొంగల సింగారంలో మూడులోరకు నెరకువల్లి గ్రామవాసులు శ్రీయుత్ర వెంకట శ్రీనివాసరావు దేశముఖుగారు తమ పట్టాభూమిలో నుండి రెండు గుంటలభూమి అప్పిత్రము చేసినారు ఆభూమిలో ఉపాధ్యాయులు గ్రామ రైతులుఉంటే ప్రభుత్వము సాయము లేకుండా ఇల్లుకట్టినారు కానిఇప్పటి ఒక్కరే ఉపాధ్యాయులున్నారు బాలురకు విద్యాబోధన జరుపుటకు చాలా కష్టతరముగానున్నది

కరీంనగరంజిల్లా స్థానిక సంస్థల పనివారల ప్రథమ సమావేశం

కరీంనగరం, జూన్ 20

కరీంనగరంజిల్లా స్థానిక సంస్థల పనివారల ప్రథమ సమావేశం గతవారములో స్థానిక జాక్ బంగ్లాలో జరిగింది శ్రీ కె హెచ్ వెంకటరామారావు, ఎం ఎల్ ఏ అధ్యక్షతవహించారు ఈ సమావేశాన్ని జిల్లా మునిసిపల్ పని వారలసంఘం ఎర్పాటు చేసింది సుమారు 120 మంది ప్రతినిధులు హాజరైనారు

తమఅభ్యర్థనల్ని తెలియజేస్తూ 12 అంశాలుగల నమస్తి మెమోరాండంను ప్రభుత్వానికి సమర్పించాలని ఈ సమావేశం ఒక తీర్మానంద్వారా కోరింది

పనివారల జిల్లావారీ సమావేశాన్ని ఎర్పాటుచేసి కనీసవేతనాల కమిటీ సిఫార్సుల్ని వెంటనే అమలుజరపడానికి ఆందోళన చేయాలని సమావేశం నిర్ణయించినది

స్థానికసంస్థల పనివారల రాష్ట్ర మహాసభకు జరుగు నిర్వహించిన అఖిల హైద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిర్ణయాన్ని అభినందిస్తూ ఒక తీర్మానం చేయబడింది

పనివారల ఉద్యోగిపు ఒకటి నగర ప్రధానవీధుల గుండా పోతూ నినాదాలుచేసింది

పాడ్ నగరం కాంగ్రెస్ ఎన్నికలు

పాడ్ నగరం, జూన్ 18

మొగిలిగిద్దలో కాంగ్రెస్ (పాడ్ నగరం) ఎన్నికల సందర్భములో కార్యకర్తల ప్రకారం సకాలమునకు ఓటర్లు పంచాయతీ బోర్డు కార్యాలయంవద్ద అధికసంఖ్యలో గుమికూడి శ్రీ అనంతారెడ్డి గారిని ఏకగ్రీవామోదంతో అభ్యర్థులుగా నెన్నుకొనిరి

తర్వాత ఎన్నికాధికారుల కార్యక్రమం ఆధ్యక్షత కార్యకర్తలకదలిక మరియు కార్యకర్తసభ్యత్వములకు హాజరీయు (68) కారులోనిచ్చినపక్షం వారిచే ప్రతిపాదింపబడిన వ్యక్తులు పరాజయం పొందినారు తదితర సభ్యులు అత్యధిక మెజారిటీ ఓట్లతో ఎన్నికైనారు.

హెచ్ జీ యు (68) జీపుపక్షం మూడుఓట్లు మాత్రమే సంపాదించ కలిగిరి ఇతరపక్షం తరపున 155 ఓట్లు వచ్చినవి

ప్రకటన

ఇందుమూలమున తెలుపునది కల్వకుర్తి తా॥ ఆమనిగల్లులో, గోజి నడిపి ఇటోబకు మారుడు నాగేందర్ నాబాలిగ్ కాబట్టి అతని భాగమునకు వచ్చినటువంటి ఇల్లు ఆరు అరల, రేకుల కప్పు ఆరు అరల కుల్లా స్థలం అతని తల్లి అమ్మినను తాకట్టుబెట్టినను యెవరును తీసుకొనగూడదు అట్లు తీసుకొన్నయెడల దాని కష్టనష్టములకు వారేబాధ్యులు.

ఇట్లు

గోజి, రాములు వ, లక్ష్మి

ఇబ్రాహింపట్టణం తాలూకా గ్రామ పంచాయితీ ఎన్నికలు

ఇబ్రాహింపట్టణం, జూన్ 18

తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి యిట్లు వ్రాస్తున్నారు:

ఇబ్రాహింపట్టణం తాలూకాలోని 14 గ్రామాలలోని మొత్తం 71 స్థానాలలో 55 సీట్లు కాంగ్రెసుకు లభించినవి 10 సీట్లుమాత్రం కమ్యూనిస్టులు సంపాదించుకొనిరి

నకుయంపై కాంగ్రెస్ సభ్యులు 6 స్థానాలకు పరభ్యర్థులు ఇవ్వకపోవటంవల్ల ఖాళీగాఉండిపోయినవి.

కమ్యూనిస్టుపార్టీవారుతమముఖ్యకేంద్రాలుగా తలంచుచుండినఆనుట్ల, నుమల్లు గ్రామాలలో ప్రజలుఎన్నోవిధాల భయపెట్టి 7 సీట్లుమాత్రం సంపాదించుకొనిరి చింతపట్లగ్రామంలో కాంగ్రెస్అభ్యర్థులు కొద్దిపాటి ఆలస్యంగా వారి దరఖాస్తులు దాఖలుచేయుటవల్ల కమ్యూనిస్టుఅభ్యర్థుల 3 దరఖాస్తులు అంగీకరింపబడి పోటీలేకుండా 3 సీట్లు పొందగలిగిరి

నందివనపర్తిగ్రామంలో 3 సీట్లకు స్వతంత్రులు కాంగ్రెస్‌తో పోటీచేసి ఓడిపోయిరి మిగతా రాయప్రోలు, యానవరం, మేకినపల్లి, రాచులూరు, మహేశ్వరం ఎలిమినేనుతదితరగ్రామాలలో కాంగ్రెస్అభ్యర్థులు పోటీలేకుండా నెగ్గిరి ఈ విధంగా తాలూకాలోని 71 స్థానాలలో కాంగ్రెస్ 55స్థానాలు సంపాదించుకొన్నది

ఆనుట్ల గ్రామంలో కమ్యూనిస్టులు ప్రజలను ఎన్నోవిధాల భయపెట్టి వారికి అనుకూలంగాలేనిట్లకు ఓటర్లు రాకుండా ప్రయత్నించిరి ముఖ్యంగా అనవిప్రదేశాలలోఉండే లంబాడీలను ప్రలోభపెట్టినారు, తిరిగి మొకటివలె కష్టనష్టాలకు గురికావలసివస్తుందని బెదిరించి కొంతమందిఓటర్లు రాకుండా చేసిరి

అయినప్పటికి ప్రజలు భయపడకుండా గట్టి పట్టుదలతో కృషి చేసి కమ్యూనిస్టువారు కాంగ్రెస్ వారికి ఒక స్థానంకూడా రాకుండా చేస్తామని చాలెంజ్ చేసిన ఆనుట్లగ్రామంలో 5 సీట్లు కాంగ్రెస్ పొందింది మెజారిటీ సంపాదించుకొనెను, మిగతాకొంతస్థానాలలో 3 5 సీట్ల లేదాతో కమ్యూనిస్టులు గెలుపొందగలిగిరి

ఇప్పటికి ఆనుట్ల-గ్రామంలోకమ్యూనిస్టులు రైతులకు, కూలీలకు, వారి జనులకు తేనెపూసినకత్తిగా చాలు పెంచి గ్రామంలో అరాచకాలకు దారితీస్తున్నారు కాంగ్రెస్పక్షంగా గెలుపొందిన కొందరిని హత్యచేస్తామని బెదిరిస్తున్నట్లు నమ్మకంగా తెలియచున్నది ప్రభుత్వంవారు గ్రామంలో ఏలాంటి అరాచకచర్యలు చెలరేగకుండా తగు చర్యలు సైకొననియెడల పరిస్థితులు చాలా విషమించగలవు

భువనగిరి విశ్వకర్మ విద్యార్థి వసతి గృహము

భువనగిరి, జూన్ 19

భువనగిరి విశ్వకర్మ విద్యార్థి వసతి గృహములో, వసతికోరే విద్యార్థులు జూలై 30 వ తేదీలోగా తమ ప్రవేశ పత్రములు, విశ్వకర్మ విద్యార్థి వసతి గృహ కార్యదర్శికి పంపవలయును

యధారీతిగా ఈ సంవత్సరము 15 మంది విద్యార్థులకు మాత్రమే వసతి కల్పించబడినది ప్రవేశపత్రములందు విద్యార్థుల విద్యా, యోగ్యత కుటుంబ ఆర్థికపరిస్థితులను పొందించి ప్రవేశ మొసంగబడును

ప్రవేశపత్రములు, వసతిగృహ కార్యదర్శివద్ద ప్రవేశపత్రముకు రెండు అణాలు బి జి మరియు హాస్టల్ నియమావళి రెండుఅణాలు బి. జి లకు లభించును.

ఖమ్మం కాంగ్రెసు ఎన్నికలు

ఖమ్మం, జూన్ 21

గ్రామ, తాలూకా, పట్టణ కాంగ్రెసు ఎన్నికలు శాంతియుతంగా జరిగిపోయినది. కొన్నిగ్రామాల్లోతీవ్రంగా పోటీజరిగింది కొన్నిగ్రామాల్లో క్రొత్త అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి

జిల్లా, పట్టణ, తాలూకాకాంగ్రెసు ఎన్నికలలో తీవ్రమైన పోటీ ఉంటుందని తెలుస్తున్నది

రాష్ట్ర గోశాల అభివృద్ధి

అధికారులుమరియు గోశాలల రాష్ట్రస్థాయి సేవకు ప్రతినిధుల సమావేశానికివచ్చిన గోసంవర్ధన కేంద్ర సమితి సభ్యులు, కేంద్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ సంయుక్తకార్యదర్శి, సమాజిష్ట ప్రతినిధుల గౌరవార్థం హైదరాబాద్ రాష్ట్ర గోశాలల స్థాయిసేవకు వారు నేడు సాయంత్ర 5 30 గంటలకు పబ్లిక్‌లో విందుచేస్తున్నారు

రేపే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

గ్యాన్‌ముఖర్జి వారి

'సర్దార్'

(ది గ్యాంగ్ లీడర్)

తా॥ బినారాయ్, ఆశోక్‌కుమార్, నిగా, జగదీష్‌సేఠి, తివారి, మిస్రా, మురాద్

ఒకే పర్యాయము

ప్యాలెస్ & కమల్

హయిద్రాబాదు.

కర్నాటక ఫిలిమ్స్ లిమిటెడ్ రిలీజ్.

Edited Printed and Published by N Narotham Reddy M.A, at the Golconda Press for Golconda Publications Ltd, Hyderabad.

ఇండియాలో వజ్ర పరిశ్రమ

దర్యాప్తుసంఘపనిప్రారంభం

బొంబాయి, జూన్ 19

దేశంలో వజ్రపరిశ్రమను దర్యాప్తు చేయజానికై, భారతప్రభుత్వం నియమించినఎనమండుగురుసభ్యుల దర్యాప్తు సంఘం గతవారంవింధ్యప్రదేశ్ రాష్ట్రములో పన్నావద్ద పని ప్రారంభించింది. ఈ సంఘం అధ్యక్షుడు డా॥ సి యస్ పిచ్చామూర్తి యితర సభ్యులలో పెట్టి అతిముఖ్యమైన వజ్రపుగని ప్రాంతాలనూ, వజ్రాలుకోయడం, మెరుగు కలిపిడం చూచే సంస్థలనూ సందర్శించారు ఈ పరిశ్రమతో సంబంధంగల అధికారులనూ, అనధికారులనూకూడా వీరు కలుసుకొని మాట్లాడారు ఈ పరిశ్రమకు సంబంధించినవివిధవిషయాలను అంటే భద్రతాచర్యలు, వ్యాపారసౌకర్యాలు, వ్రస్తుతం గనులుత్రవ్వేవద్ధతి సహకారపద్ధతులపై గనులత్రవ్వకము మొదలైనవాటిని సత్వరంగా పరిశీలించేందుకై కొన్ని ఉపసంఘాలనుకూడా నియమించారు

తమ కృషికి తోడ్పడగల, యీపరిశ్రమకుసంబంధించిన వివిధవిషయాలపై, సమాచారాన్ని, తమఅభిప్రాయాలనూ తెలుపవలసిందిగా యీ సంఘం ప్రజలను కోరింది ఆ సమాచారాన్ని అభిప్రాయాలను క్రింది చిరునామాకు పంపవచ్చు.

"కార్యదర్శి,వజ్రపరిశ్రమదర్యాప్తు సంఘం, రూమ్ నెం 4, ఎమ్ బ్లాక్, దర్బార్‌రోడ్, న్యూఢిల్లీ"

అనావృష్టిప్రాంతాల సమస్యల పరిశీలన

భారతీయునికి వ్రేంచ వైజ్ఞానిక సంఘం ఫెల్లోషిప్పు

న్యూఢిల్లీ, జూన్ 21

అనావృష్టి ప్రాంతాలలోని సమస్యలను గురించి 1955-56 వ సంవత్సరములో 6 నెలలపాటు విదేశాలలో శిక్షణ పొందజానికి ఒక భారతీయునికి ఫెల్లోషిప్పు యిస్తామని ప్రపంచ వైజ్ఞానిక సంఘం [illegible] తెలియ జేసింది

శ్రీ వీరప్ప, అసిస్టెంటు సూపరింటెండెంట్, చామరాజేంద్ర టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్, మైసూరు శ్రీజిల్ సింగ్ జూనియర్ ఇన్‌స్ట్రక్టర్, గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ ఆర్ట్సుకరాచి, శ్రీ మహారాజ అసిస్టెంట్ డైరక్టరు డిజైన్సు బీహారు, శ్రీ సుభాన్ దేవాజీ ఆరు ఒరిస్సా హాండిక్రాఫ్టు ఎంపోరియం, పూరీ

విద్యావేత్తల సమావేశం

త్రినగర్, జూన్ 21

ఇక్కడ సమావేశమైన భారత విశ్వవిద్యాలయాల వైస్ చాన్సిలర్లు, ప్రిన్సిపాల్స్ సమావేశం నాలుగుగంటలపాటు భారతవిశ్వవిద్యాలయాలలో ప్రవేశపెట్టవున్న సూతనవిద్యా కోర్సుల్ని గురించి చర్చించినది.

ఈసమావేశానికి ప్రత్యేకాహ్వానం పై కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి డా॥ శ్రీమాలి, కాశ్మీర్ విద్యామంత్రి శ్రీసాదిక్, విద్యాశాఖ అదనపు కార్యదర్శి సైయిదైనులు హాజరైనారు

బర్మింగ్‌హాంలో విద్యార్థి మహాసభ

జూలై 4నుండి 14 వరకు

బర్మింగ్‌హాం, జూన్ 21

జూలై 4 నుండి 14వరకు బర్మింగ్‌హాం (ఇంగ్లండు) లో జరుగవున్న ఐదవ అంతర్జాతీయ విద్యార్థి మహాసభ ఎజండాలో ప్రయాణాల నుండి ఎన్నోఅంశ కార్యక్రమాలవరకు విద్యార్థి సమస్యల లగాయతు దక్షిణాఫ్రికా విశ్వవిద్యాలయాలలో జాతి విచక్షణ వరకు అనేక సమస్యలున్నాయి

50 జాతీయ విద్యార్థి సంఘాల ప్రతినిధులు ప్రపంచ మంతటినుండి వచ్చియిందులో జాల్గొని వరస్వర సహాయం, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాన్య ఆర్థిక, సాంఘిక సమస్యల్ని చర్చిస్తారు

ఇండియానుండి జాతీయ విద్యార్థి సంఘం యిందు పాల్గొంటున్నది- విద్యార్థులలో యింకనీ ప్రాతినిధ్యపు సమావేశము యింతవరకు ఎన్న దూ జరగలేదు-

ఆంధ్రమంత్రివర్గ విస్తరణ

ఇప్పట్లో సాధ్యపడదట

కర్నూలు, జూన్ 21

ఆంధ్ర మంత్రివర్గంలో శ్రీ వీరగొండ వెంకటరామారావుగారి మరణమువలన ఏర్పడిన కాళీ యిప్పటిలో పూర్తికాదని తెలుస్తున్నది ఈస్థానాన్ని పూర్తిచేయాలంటే మంత్రివర్గాన్ని మరింతవిస్తరించవలసివస్తున్నది కాని కాంగ్రెస్ హైకమాండ్ దీకి సమ్మతించడంలేదు

స్థాలిబాన్ని పూర్తిచేయజానికి శ్రీ ఆకంచుఓబుల్‌రెడ్డిగారిని మంత్రివర్గంలో చేర్చుకోవాలని ముందు భావించడ జరిగింది. కాని శ్రీ నీలంసంజీవరెడ్డి గారు, మాజీమంత్రి తిమ్మారెడ్డిగారిని కూడ చేర్చుకోవాలని పట్టుబట్టడంవలన ఈ అభిప్రాయం విరమించుకోవలసింది

అందువలన వర్గ ప్రాంతీయభావాలపై మంత్రివర్గాన్ని విస్తరించేయుటకాని కాంగ్రెస్ హైకమాండ్ చెప్పినట్లు యు పి ఐ విలేఖరి వ్రాస్తున్నాడు

వెదురు, లక్క వస్తువుల తయారీ

శిక్షణకై జపానుకు 4 గురు భారతీయుల వయనం

న్యూఢిల్లీ, జూన్ 21

వెదురు, లక్క వస్తువులతయారు చేయడంలోనూ, వస్తువుల పాకింగు విక్రయాది వృత్తులలోనూ జపానులో శిక్షణపొంది రావడానికిగాను, అఖిల భారతచేతివృత్తుల సంస్థవారి పనుపున భారతదేశంలోని వివిధ రాష్ట్రాలనుండి నలుగురు సాంకేతిక కార్యకర్తలు జూలై ప్రారంభంలో ఇండియానుంచి జపాన్ వెళ్లనున్నారు

జపానులో వీరికి 6 నెలల పాటు శిక్షణ యివ్వబడుతుంది ఇండియాకు తిరిగివచ్చిన తర్వాత వారికక్కడ ఆయా చేతివృత్తులలో స్వదేశ కార్మికులకు శిక్షణనివ్వడం ప్రారంభిస్తారు

కేరళ మంత్రి వర్గం

రాజీనామాయివ్వాలని శ్రీ పిళ్ళై

త్రివేంద్రం, జూన్ 21

మాజీ ప్రజా సోషలిస్టు ముఖ్యమంత్రి శ్రీ పట్టంథాణుపిళ్ళై తిరువాన్కూర్ కొచ్చిన్ మంత్రివర్గం తిరువాన్కూర్ తమిళనాడ్ కాంగ్రెసు దయాభిక్షతో నడుస్తున్నదని వెంటనే కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరారు

ప్రెసిడెంటు పాలనవచ్చినా మంచిదేనని ఆయనన్నారు

రాష్ట్ర చేనేతబోర్డు సమావేశం

హైద్రాబాద్, జూన్ 22

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని చేనేత పరిశ్రమ ప్రణాళికల్ని రూపొందించడానికిగాను రాష్ట్రచేనేత బోర్డు నిన్న ఆదివారం సమావేశమైనది. బోర్డు అధ్యక్షుడు శ్రీ వి బి రాజు అధ్యక్షత వహించారు

విస్తృత ప్రాతిపదికపై చేనేత పరిశ్రమను నిర్వహించే ప్రణాళిక రూపొందించబడిందని తెలుస్తున్నది ఉత్పత్తికి ఎక్కువ సేల్స్ ఎంపోరియంను తెరవడానికి, సహకార స్పిన్నింగ్ మిల్లుకు అనుమతి యివ్వడం, ప్రణాళికల అభివృద్ధికి అవకాశం కల్పించబడిందని తెలుస్తున్నది

ఆలిండియా రేడియో హైద్రాబాద్‌లో స్టేషన్ డైరెక్టర్ల సమావేశం

హయిద్రాబాద్, జూన్ 22

ఆలిండియారేడియోస్టేషన్ డైరెక్టర్ల సమావేశం కేంద్రప్రభుత్వ సమాచార, ప్రసారశాఖ బాంబాయి శాఖాధికారి డా॥ బి వి కేస్కార్ అధ్యక్షతలో జూలై 9 10, 11 తేదీలలో హయిదరాబాదులో జరుగునని తెలుస్తున్నది

ఇంటర్ మీడియట్‌కు హిందీ మీడియం

పాట్నా, జూన్ 22

బీహారు విశ్వవిద్యాలయం పరిధిలో విద్యాన పర్యవేక్షణంలో ఇంటర్మీడియట్‌దశలో హిందీని బోధనభాషగా ప్రవేశపెట్టడానికి నిర్ణయించినది.

హైద్రాబాద్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

ప్రకటన

నెం (2) తే॥ 15-6 1955

హైద్రాబాదు-(ద) గవర్నమెంటు టెక్నికల్ కాలేజీలో (1) ఆటోమోబైల్ ఇంజనీరింగ్‌లో లెక్చరర్ (ఒకపదవి) (2) కానిటరీ లేక మునిసిపల్ ఇంజనీరింగ్‌లో లెక్చరర్ (ఒక పదవి)కొఱకు దరఖాస్తులు కోరబడుచున్నవి ఈ పదవులు రాబోవు ఖాళీలకొఱకు గ్రహించవలెను ఈ పదవులు రెగులేటెడ్ భాయిమైనవి మరియు వజీఫాదారునకును మరియు హైద్రాబాదు సివిల్ సర్వీసు తరగతులుగా కలిపి నిబంధనలు కంటోర్సులు మరియు అప్రీలురూల్సు గవర్నమెంటు ఉద్యోగులు రాష్ట్రసర్వీసు మరియు ఇతర ఎవిధమైన నిబంధనలు అనుసరించవలెను నియమింపబడిన అభ్యర్థులు ఒక సంవత్సరము ప్రొబేషనుగాయుండి నియమితఆర్డర్లు చెయబడినదినాటి నుండి డ్యూటీలోచేరి హైద్రాబాదు నగరమున పనిచేయవలెను నియమిత ఆర్డర్లు జారీఅయిన ఒక నెలలోపు అభ్యర్థి ఉద్యోగములో చేరకుండాయుండి ఎ ప్రత్యేక కారణమువల్లనైనను ఈ గడువు పొడిగించనియెడల అభ్యర్థి యొక్క నియమితఆర్డర్లు రద్దుచేయబడును భారతదేశపు నివాసులు అర్హులు కాని హైద్రాబాదు రాష్ట్రమున 15 సం॥ లు నివాసముయ్యె అభ్యర్థులకు ప్రాముఖ్యము యివ్వబడును హైద్రాబాదు ప్రభుత్వముచే తొలగింపబడినవారు మరియు ప్రభుత్వఉద్యోగులు అర్హులు, (1) ఆటోమొబైల్స్ ఇంజనీరింగ్‌లో లెక్చరర్,

ముఖ్యమైన యోగ్యతలు - (ఎ) గుర్తింపబడిన యూనివర్సిటి నుండి ఆటోమొబైల్స్‌లో ప్రత్యేకతతో మునిసిపల్ ఇంజనీరింగ్ లేక ఆటోమొబైల్స్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులయి యుండవలెను (భారతీయ) ఇంజనీర్ల యొక్క గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూషన్‌నుండి ఆటోమొబైల్స్ ఇంజనీరింగ్‌లో డిప్లమాపొందినను, వారి అసోసియేట్ మెంబర్‌షిప్ పరీక్ష యొక్క ఎ యం బి సెక్షనులనుండి అర్హతపొందిన అభ్యర్థియైనను (బి) గుర్తింపబడిన కాలేజి లేక ఇన్‌స్టిట్యూషనునుండి మెట్రిక్యులేషన్ లేక సమానమైన సర్టిఫికెట్ జతపరచవలెను) మెట్రిక్యులేషన్ లేక సమానమైన తరగతిలోగి 3 ప్రాంతీయభాషలలో (తెలుగు, మరాఠి, కన్నడము) ఎక్కడానిలోనైనను ప్రవీణతగలిగి యుండవలెను

ప్రాముఖ్యము - (ఎ) ఒక సంవత్సరము బోధనానుభవముతో కలిపి రెండు సంవత్సరములు ఆటోమొబైల్స్ వర్కుషాపులో అనుభవము గలిగియుండవలెను (బి) విశాఖ్రి పి డబ్ల్యు డి ఆటోమొబైల్స్ వర్కుషాపునందైనను శిక్షణానుభవము లేక ఏర్పరచబడిన మరియు రిజిష్టరు చేయబడిన ఆటోమొబైల్ ఇంజనీరింగ్ సంస్థలు లేక సంబంధించినవాటిలో ఒక సంవత్సరమునకు తక్కువకాక యుండవలెను (సి) ఆటోమొబైల్ [illegible] మరియు [illegible]లలోను ప్రావీణ్యతగలిగి యుండవలెను (డి) కానిటరీ లేక మునిసిపల్ ఇంజనీరింగ్‌లో లెక్చరర్ - ప్రాధాన్యము - (ఎ) గుర్తింపబడిన యూనివర్సిటినుండి మునిసిపల్ ఇంజనీరింగ్ లేక కానిటరీ ఇంజనీరింగ్‌లో ప్రత్యేకతతో [illegible] డిగ్రీకాని లేక మునిసిపల్ ఇంజనీరింగ్ లేక కానిటరీ ఇంజనీరింగ్‌లో డిప్లమా పొందవలెను లేక (భారతీయ) ఇంజనీర్ల యొక్క గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూషనునుండి మునిసిపల్ ఇంజనీరింగ్ లేక కానిటరి ఇంజనీరింగ్‌లో డిప్లమా పొందియుండవలెను అసోసియేట్ మెంబర్‌షిప్ పరీక్షయొక్క ఎయిచి కక్షతులనుండి అర్హతపొందిన అభ్యర్థియైయుండవలెను (బి) (గుర్తింపబడిన కాలేజి లేక ఇన్‌స్టిట్యూషనునుండి మెట్రిక్యులేషన్ లేక సమానమైన సర్టిఫికెట్ జతపరచవలెను) మెట్రిక్యులేషన్ లేక సమానమైన తరగతి కలిగి 3 ప్రాంతీయభాషలలో (తెలుగు, మరాఠి, కన్నడము) ఎ ఒక్కదానిలోనైనను ప్రావీణ్యంగలిగి యుండవలెను

ప్రాముఖ్యము - (ఎ) ఒక సంవత్సరము లోభనానుభవముతో కలిపి రెండు సంవత్సరములు కానిటరి లేక మునిసిపల్ ఇంజనీరింగ్ లేదా రేటరీలు లేక వర్కుషాపులలో అనుభవమున్న యుండవలెను (బి) మునిసిపల్ కార్పొరేషను లేక గుర్తింపబడిన లేదా రిజిష్టరుచేయబడిన మునిసిపల్ లేక కానిటరి ఇంజనీరింగ్‌సంస్థ లేక వర్క్సర్లు లేక కానిటరి ఇంజనీరింగ్ ప్రాజెక్టులలో ఒక సంవత్సరము తక్కువకాక అనుభవముపొంది యుండవలెను. (సి) కానిటరి లేక మునిసిపల్ ఇంజనీరింగ్ డ్రాయింగ్ మరియు డిజైనులలో ప్రావీణ్యంగలిగి యుండవలెను

రెండు పదవుల కొఱకు —

డ్యూటీలు — విషయమునకు తగినట్లుగా ఆటోమొబైల్ ఇంజనీరింగ్ లేక కానిటరి లేక మునిసిపల్ ఇంజనీరింగులలో డిప్లమాలను నడుపుటకొఱకు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మరియు ప్రిన్సిపాల్ గవర్నమెంటు టెక్నికల్ కాలేజీలకు బాధ్యులయి యుండవలెను

వేతనము - ఐ జి రు 250 250-15-370 370 ఇ ర- 430 20-450 (తరగతి 11 పే- స్కేల్)

వయస్సు - 1955 జూలై 16 వ తేదికి 25 సం॥ తక్కువలేక 35 సం॥ ఎక్కువలేకుండ యుండవలెను

నోటు గవర్నమెంటు స్టాండింగ్ ఆర్డర్లప్రకారము నిమ్నజాతులు నిమ్నతరగతులకు చెందిన అభ్యర్థుల వయస్సు విషయములోను, హయిదరాబాదు గవర్నమెంటునుండి తొలగింపబడిన వారివయస్సు విషయములోను, మరియు గవర్నమెంటుఉద్యోగస్థుల వయస్సు విషయములోను రియాయితి ఉంటుంది

సూచనలుగల నిర్ణీత దరఖాస్తుఫారములు యీ కార్యాలయమునుండి ఆఫీసు పనిచేయువేళలయందు (ఉ॥ 8 గం॥ మొదలు 12 గంటలవరకు) రు 1/- నగదుగా కట్టినగాని లేక రు 1/- విలువగల క్రాస్డుపోస్టల్ ఆర్డరు హైద్రాబాద్ పబ్లిక్‌సర్వీస్‌కమీషన్ కాస్డు హయిద్రాబాదు స్టేటు బ్యాంకు అని పంపిన పొందవచ్చును (పెక్కులు, డ్రాఫ్టులు, మనియార్డర్లు స్టాంపులు అంగీకరింపబడవు)

నియమితఫారములపై దరఖాస్తులు రు 5/- లు క్రాస్డు పోస్టల్ ఆర్డరుతో (నిమ్నజాతులు, నిమ్నతరగతులకు రు 1-4-0 లు మాత్రమే) 1955 సం॥ జూలై 10 వ తేదీకి ముందుగా పంపవలెను

గవర్నమెంటు ఉద్యోగస్థులు తమ దరఖాస్తులను సరియైనమార్గపు ద్వారా పంపవలెను ప్రభుత్వోద్యోగులు తమ స్వలాభముకొరకు నియమిత ఫారములమీద రెండు దరఖాస్తులు పంపవలెను ఒక దరఖాస్తు అవసరమైన డాక్యుమెంట్లతో సరియైనమార్గముద్వారా యిని నర్పించేటట్లు నిరాసరిక కనుక పంపవలెను మిగతా వివరములకు ఈక్రిందివారితో సంప్రదించవలెను

కార్యదర్శి

పబ్లిక్ సర్వీస్ కమీషన్

ఉస్మాన్ మంజిల్, సామంజిల్ ప్రక్కన,
సోమాజిగూడ, హైద్రాబాదు-(ద)